DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD.
NEWS PAPER REDDAUS
FILE COPY

సంపుటం 12 సంచిక 255

రిజిస్టర్ నం. H 45 స్థాపితము 1948

గోలకొండపత్రిక

6-10-1959 హైదరాబాదు మంగళవారం

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి ఎం.ఏ

4 పేజీలు
7 నయాపైసలు

65 వ కాంగ్రెసు మహాసభా స్థలం

బెంగుళూరు, అక్టో 5: భారత జాతీయ కాంగ్రెసు 65 వ మహాసభ బెంగుళూరు నగరములోనే జరుగుతుంది. అవలు నగరం నెలువల హిందుస్థాన్ విమాన కర్మాగారం సమీపంలో సభలు జరపాలనుకున్నారు. కాని ఆ ప్రదేశం అనుకూలంకాదని ఇంజనీర్, ట్రాఫిక్ కంట్రోలు కష్టమ్సు పోలీసు అధికారులు చెప్పినమీదట మైసూరు పి. సి. సి. కార్యవర్గం పరిశీలనమై మహాసభల్ని మహారాజా భవనాలకు చెందిన ఉద్యానవనపు మైదానాల్లో జరపడానికి నిశ్చయించారు.

పబ్లిక్ వర్క్సు శాఖలో మాత్రం మార్పురాలేదు!

పూనా, అక్టో 5: నేడు ప్రపంచమంతా మారుతున్నా భారత దేశంలోని పబ్లిక్ వర్క్సు శాఖ మాత్రం బ్రిటిష్ పాలనలోని పద్ధతినే నడుస్తున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ పూనా సేవాసదన్ సొసయిటీవద్ద ప్రసంగిస్తూ అన్నారు. కొత్త భవనాల నిర్మాణంపై పి. డబ్ల్యు. డి. శాఖ గతంనుండీ వస్తున్న ప్రణాళికపైనే ఆధారపడి ఉంటుందని నెహ్రూ అన్నారు.

పాఠశాలలు, ఆసుపత్రులకు చౌకగా, తేలిక భవనాల్ని నిర్మించడం అవసరమంటూ శ్రీ నెహ్రూ అలా చెప్పారు.

ఇండియాలో విదేశీ పెట్టుబడుల సాధక సంస్థ ఏర్పాటు

పాకిస్తాన్ కొత్త రాజ్యాంగ చట్టం

రూపొందించడానికి కమీషను నియామకం
అక్టోబర్ 27 న జరుగుతుందట

లాహోర్, అక్టో 5

తాను అధికారాన్ని స్వీకరించిన తరువాత వచ్చే అక్టోబర్ 27 కు సంవత్సరం పూర్తవుతుందిగనుక పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్ ఖాన్ పాకిస్తాన్‌కు రాజ్యాంగాన్ని రూపొందించే కమీషన్‌ను ప్రకటిస్తాడని తెలుస్తున్నది.

పాకిస్తాన్ ప్రధాన న్యాయమూర్తి మునిర్ అధ్యక్షుడుగా ఉండగలడనీ, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్ అక్తర్ హుసేన్, తూర్పు పాకిస్తాన్ గవర్నర్ జాకిర్ హుసేన్, విదేశాంగ మంత్రి మంజూర్ కాదిర్, అంతరంగిక వ్యవహారాల మంత్రి షేక్, భూజాదీజాము ద్దీన్, చౌదరి మహ్మద్ అలీ, ఇస్మాయిల్ చుందగర్, ఎ. కె. బ్రోహి ఆ కమీషన్‌లో సభ్యులుగా ఉండగలరని తెలుస్తున్నది.

చివరిసల్గురి అధికారులలో ముగ్గురు మాజీ ప్రధానులు, ఒకరు మాజీ న్యాయమంత్రి.

ఇట్టి కమీషన్‌ను నియమిస్తానని జనరల్ అయూబ్‌ఖాన్ అధికారానికి వస్తూ ప్రకటించాడు. ఆరు నెలలలో కమీషన్ తన పనిని ముగిస్తుందట. నూతన రాజ్యాంగం 1960 అక్టోబర్ 27 న అమలులోనికి వస్తుందని తెలుస్తున్నది-

భీమా కార్పొరేషన్ పనివారి సమ్మె

అక్టోబర్ 30 న జరప నిర్ణయం

నాగపూర్, అక్టోబర్ 5

తమ డిమాండ్లు అక్టోబర్ 24లోగా ఆమోదించబడకుంటే అక్టోబర్ 30 న లాంఛనప్రాయమైన సమ్మెచేసి నవంబర్ 11 నుండి కాలపర్యంతంలేకుండా సమ్మె చేయాలని భారతభీమా కార్పొరేషన్ ఫీల్డ్‌వర్కర్ల జాతీయ ఫెడరేషన్ నిర్ణయించినది.

100 మంది డెలిగేట్లు యీ సమావేశంలో పాల్గొన్నారు.

రూ. 50/- బహుమతి

పై ఫొటోలోగల వ్యక్తి.

పేరు పెద్దపూర్ణ చంద్రశేఖరరావు, వయస్సు సుమారు 17 సం॥ ఎత్తు సుమారు 5 అ. 8 అం. ఎర్రగా నుండును. 30-9-59 వ తేదీ నుండి కనబడుటలేదు. ఈ దిగువ అడ్రసుకు అప్పజెప్పిన వారికి రూ. 50/ లు బహుమతి యివ్వబడును.

అడ్రసు:
శ్రీ దుర్గా విలాస్
ఫోన్: 4618
అబిడ్ రోడ్, హైదరాబాద్.

స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యం యివ్వాలి

ఖరీదైన భవనాల నిర్మాణానికి ధనవ్యయం చేయరాదని ప్రధాని నెహ్రూ ఉద్బోధ

పూనా, అక్టోబర్ 5

నేడు దేశంలో జరుగుతున్న సాంఘిక విప్లవానికి అనుగుణంగా నడవాలంటే స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యం యివ్వాలని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

అన్ని వయస్సులలోని స్త్రీలకు విద్య, వృత్తి శిక్షణ యిచ్చే పూనా సేవాసదన్ సొసయిటీ వజ్రోత్సవసభలకు అధ్యక్షత వహిస్తూ శ్రీ నెహ్రూ బాలురు విద్యావంతులైతే తన కుటుంబం ఉద్యోగాన్ని సంపాదించుకోగలదనీ, స్త్రీ విద్యను పొందితే ఆమె కుటుంబం మొత్తం అలవాట్లు, ఆలోచనలు మారగలవనీ అన్నారు.

ఖరీదైన భవనాల నిర్మాణంలో డబ్బును వ్యర్థం చేయక తేలిగ్గా, చౌకగా భవనాల్ని నిర్మించి ఉపాధ్యాయులు, విద్యార్థులపట్ల ఎక్కువ శ్రద్ధ వహించాలని నెహ్రూ అన్నారు. త్యాగశక్తిని విద్యావ్యాప్తి జరగాలన్నారు.

ఉత్తమ అధ్యాపకుల్ని ఆకర్షించడానికి అడబ్బును ఖర్చు చేయాలి. అప్పుడే విద్యాప్రమాణం పెరుగుతుంది. భారతదేశంలో పట్టాలాంమినహా మిగిలిన సమయాలలో అరుబయట క్రీడలకు ల్ని నిర్వహించవచ్చును-

నెహ్రూలేఖపై చైనా మౌనం

పెకింగ్, అక్టోబర్ 5

చైనా - భారత సరిహద్దుపై చైనాప్రధాని చౌఎన్ లై లేఖకు భారతప్రధాని నెహ్రూజవాబుగురించి చైనా పత్రికలు నేడు ఎట్టి వ్యాఖ్యా చేయలేదు.

ఆలేఖపై వ్యాఖ్యానించడానికి చైనా విదేశాంగశాఖ ప్రతినిధి నిరాకరించారు.

[రాయిటర్]

కొత్తగూడెంలో ఎరువుల ఫ్యాక్టరి

విదేశీ సంస్థలనుండి టెండర్లు

హైదరాబాద్, అక్టో 5

కొత్తగూడెంలో నెలకొల్పనుంకల్పించిన ఎరువుల ఫ్యాక్టరి నిర్మాణానికి అమెరికా, ఇటలీ ఫ్రాన్స్, ఇంగ్లండ్, హాలెండ్, జపాన్, పశ్చిమ జర్మనీ బెల్జియంలలోని 25 ప్రముఖ సంస్థ నుండి టెండర్లు కోరబడినవని చీఫ్ సెక్రటరీ శ్రీ ఎం. పి. పాయ్ అన్నారు.

టెండర్లను స్వీకరించడానికి ఆఖరు రోజు అక్టోబర్ 12 ఇంతవరకూ ఐదు అమెరికా, డచ్, ఇటలీ సంస్థలనుండి టెండర్లు స్వీకరించబడినవి.

కడప, చిత్తూరు జిల్లాలలో జామ పరిస్థితులు

కడప, చిత్తూరు జిల్లాలలో జామ పరిస్థితులపై రెవిన్యూబోర్డు ఐదవ సభ్యుడు శ్రీ ఎం-టి. రాజు రెవిన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డికి ఒక నివేదికను సమర్పించారు-

"చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ కార్యవర్గ సమావేశము అక్టోబరు 2వ తేదీనాడు శ్రీమతి రామానుజయ్య గారి అధ్యక్షురాలి అధ్యక్షతన మెట్టుగడ్డ [సికింద్రాబాద్]లో సమావేశమై నవంబర్ మూడవ వారంలో సర్వసభ్య సమావేశము యేర్పాటు చేయుటకు నిశ్చయించబడినది."

రెండుజిల్లాలకు జాయింట్ కలక్టర్ల నియామకం

ప్రయోగం విజయవంతం అయితే మిగిలిన జిల్లాలకు కూడా విస్తరణ

హైదరాబాద్, అక్టోబరు 5

కర్నూలు, మహబూబ్ నగరం జిల్లాలలో ప్రయోగచర్యగా జాయింట్ కలక్టర్లను నియమించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది

ప్లానింగ్ అభివృద్ధి పనులకు ఇన్‌ఛార్జిగా ఉండే కలక్టర్ పనుల్ని జాయింట్ కలక్టర్ కూడా నిర్వహిస్తారు. ఇద్దరి మధ్యా వివాదము తలెత్తితే రెవిన్యూబోర్డువిచారిస్తుంది.

ఈ ప్రయోగము జయప్రదంగా, సంతృప్తికరంగాఉంటేయీపథకంయితరజిల్లాలకుకూడావిస్తరించబడుతుంది-

వరంగల్ సబ్‌కలక్టర్ శ్రీ వి. కె ధార్ కర్నూలు జాయింటు కలక్టరుగా, మెదక్ సబ్‌కలక్టర్ శ్రీ అన్సారీ మహబూబ్‌నగరం జాయింటు కలక్టరుగా నియమించబడినారు.

కలక్టర్లు పూర్తిగా అభివృద్ధి కార్యకలాపాలలోనే తన సమయాన్ని వినియోగించడానికి అవకాశం కల్పించే నిమిత్తం మామూలు బాధ్యతల నిర్వహణకు యీ జాయింట్ కలక్టర్లు ఉద్దేశించబడినారు.

నేడు సమావేశమైన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం రాష్ట్రంలో జాయింటు కలక్టర్లను నియమించాలనే నిర్ణయాన్ని గైకొన్నదని చీఫ్ సెక్రటరీ శ్రీ పాయ్ విలేఖరులకు చెప్పారు.

రిజర్వు బ్యాంక్‌నుండి విజయవాడలోని ఆంధ్ర రాష్ట్ర సహకారబ్యాంకు రు. 150 లక్షల్ని తీసుకోడానికి గ్యారంటీ యివ్వాలనికూడ మంత్రివర్గం నిర్ణయించినది.

స్టేట్ బ్యాంక్‌నుండి ఆంధ్రసహకార కేంద్రల్యాండ్ మార్గేజి బ్యాంక్ తీసుకొనేరు 50 లక్షలకుకూడాగ్యారంటీ ఉండాలని మంత్రివర్గం నిర్ణయించినది.

మద్రాసు ఎస్టేట్ల రద్దు చట్టానికి, మద్రాసు ఎస్టేట్ల అద్దె తగ్గింపు చట్టానికి వచ్చే శాసనసభా సమావేశంలో సవరణల్ని తేవాలనికూడ మంత్రివర్గం నిర్ణయించినట్లు చీఫ్ సెక్రటరీఅన్నారు. ఈ చట్టాల్ని వల్లగొండ, వరంగల్ జిల్లాలలోని పూర్వ వరగణాలకు విస్తరింపజేయడానికి యీసవరణలు ఉద్దేశించబడ్డాయి-

పంజాబ్ కాంగ్రెసులోని విభేదాలు

భిన్నవాదుల్ని అధిష్ఠానవర్గం మందలించ గలదట

న్యూఢిల్లీ, అక్టో 5

అంతర్గత కలహాలు, బహిరంగ ప్రచారాలతో పంజాబ్‌లో పరిస్థితిని విషతుల్యం చేయవలదని కాంగ్రెసు అధిష్ఠానవర్గం పంజాబ్ కాంగ్రెసు భిన్నవాదుల్ని కోరగలదని తెలుస్తున్నది.

భిన్నవాదులు ముఖ్యమంత్రి ప్రతాప్ సింగ్ కైరాన్‌పై తిరిగి వ్యక్తిగత ప్రచారం ప్రారంభించడతో అధిష్ఠానవర్గం అలా సూచించ వలసి వచ్చింది. గతవారం భిన్నవాదులు 15 మంది సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నెలకొల్పుకొని అక్టోబర్ 14న లూధియానాలో కన్వెన్షన్ నుపర్పాటు చేస్తున్నారు- ఆకన్వెన్షన్ ప్రతిపాదనను తాను ఆమోదించడం లేదని కాంగ్రెసుఅధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ నేడు విలేఖరులతో అన్నారు

ప్రగతికి నాల్గు మూల సూత్రాలు

భారతసేవక సమాజ్ శిక్షణ శిబిరంలో హోంమంత్రి శ్రీమందుముల ఉద్బోధ

గుంటూరు, అక్టోబరు 5

"ఏ సంస్థ అయినా ముందుకు పోవాలి అన్నా, దేశ పురోగమనం జరగాలి అన్నా, నాలుగు ముఖ్యమైన మూలసూత్రాలు కావాలి అని సహాయం, సహకారం, సహనం, సదాచారం. సదాచారం అంటే నడవడి, ప్రవర్తన అని చెప్పుకోవచ్చు. సదాచారం నీతికి సంబంధించింది. అర్థికంగా ఎంత బాగుపడినా ఈ సదాచారం, ఈనీతి లేకపోతే నిష్ప్రయోజనం. మనభారత సేవక్ సమాజ్‌కి ఇవి మూల స్థంభాలు. ఇవే పునాది రాళ్లు" అని భారత సేవక్ సమాజ్‌వారు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరంలోని వారిని ఉద్బోధిస్తూ ఆంధ్రప్రదేశ్ హోంశాఖా మాత్యులు శ్రీ మందుముల నరసింగరావు ఉద్ఘాటించారు.

ప్రాంతీయ భారత్ సేవక్ సమాజ్ కన్వీనరు శ్రీ మేడూరి వాగేశ్వరరావు సభాధ్యక్షత వహించారు.

మంత్రి రు మాట్లాడుతూ ఇలా అన్నారు:

"శేషోరాజ్యాన్ని నిర్మించటంలో శక్తివంచన లేకుండా కృషి చేయటమే భారత్ సేవక్ సమాజ్ లక్ష్యం. ప్రాంతీయ కన్వీనరు శ్రీ మేడూరి వాగేశ్వరరావు వాగార్జునసాగర్ కుడి పక్క కాలవపనికి పూనుకోదలచినట్లు తెలిసింది. చాలా సంతోషం. ప్రజాసహకారం తప్పక ఉంటుంది- ఇంజనీర్లు, పి.డబ్ల్యు.డి. వారు వీరంతా సహకరిస్తున్నారు.

"మేము మా తెలంగాణా ప్రాంతంలో వాగార్జునసాగర్ ప్రాజెక్టు పనిని రు. 14 కోట్ల విలువగల దిచేశాం. భారత్ సేవక్ సమాజం వారికి పని అప్పగిస్తే అది చక్కగాజరుగుతుందని, వైగా లాభదాయకంగా గూడా ఉంటుందని స్పష్టమైపోయింది మనకు రాజకీయాలతో పనిలేదు, లాభాలతో పనిలేదు. మనకుకావలసిందే అభివృద్ధి. ఈ అభివృద్ధి సాధనకై అన్నిరాజకీయ పక్షాలవారు కృషిచేయాలి- భిన్నాభిప్రాయాలంటూ ఉన్నా, అవి అభివృద్ధి సాధన విషయంలో అడ్డు రాకూడదు అంతా ఏకం కావాలి".

"మనదేశం ఇంకా అత్యధికంగా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొని పనిచేయాలి. సాంఘికసంస్థల వారికి - రోటరీ, రెడ్‌క్రాస్ మొదలగునవి - ప్రాతినిధ్యం ఇవ్వాలి.

అధికారులనీ, అధికారులనీ వేర్వేరు భావం తొలగిపోవాలి- అంతా కలిసి పనిచేయటం అలవరుచుకోవాలి. అప్పటికి గాని సర్వతోముఖమైన అభివృద్ధి అన్ని రంగాలలోను లభ్యం గాదు.

"ఈవాడు మనంమనసంప్రదాయాలను విస్మరించాం. సత్యం, ప్రేమ, అహింస — ఈ మూడు సాంప్రదాయాలకుణ్ణం. కాని ఈవాడు ఈ సాంప్రదాయం పరిశీలించిందు. అంతా వ్యతిరేకంగానే జరుగుచున్నది- అంతా శక్తి వ్యాపారంగా తయారైంది- జీవితమే శక్తి వ్యవహారం అయింది- అదే ఈవాడు పట్టిన దురవస్థ- తత్కారణము ఒకరికి మరొకరు సహాయం చేసికోవటం గాని, చేతులు, చేతులు కలిపి పని చేయటం గాని, ఒకరిట్ల ఒకరికి సహనం గాని, ఇంకెందుకు సత్ప్రవర్తన, సదాచారంగాని కనిపించడము లేదు- ఇది తీరని ప్రమాదం. ఇది తొలగిపోవటానికి కృషి చేయాలి- మన భారత్ సేవక్ సమాజంలో సదాచార పరులు ఉండాలి- దేనికైనా అలాంటివారే కావాలి- మన సమాజంలో అత్యధిక సంఖ్యాకులు లేరే అని బాధపడ నవసరం లేదు- సదాచార సంపన్నులు, నిజ నిజాయతీపరులు కొద్దిమందయినా చాలు"-

అనంతరం సభాధ్యక్షత వహించిన శ్రీ మేడూరి వాగేశ్వరరావు ఎం-ఎల్-ఏ- మాట్లాడుతూ ఈ వాడునికాల్పయిన ప్రజా సేవ చేసేవారు అవశ్యం కావాలనీ, సాంఘిక సేవచేసేవారికి గౌరవ మర్యాదలు లభ్యము గావాలనీ, అవి లభించేటట్లుగాభారత్ సేవక్ సమాజ్ కృషిచేయాలనీ చేస్తుందని అన్నారు-

అనంతరం జిల్లా కన్వీనరు శ్రీ చేబ్రోలు హనుమయ్య వందన సమర్పణతో సభ ముగిసింది- శ్రీ చేబ్రోలు హనుమయ్య తేనీటివిందు గావించారు-

ఈ భారత్ సేవక్ సమాజము వారు 4 రోజుల పాటు శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు గావించారు-

డాక్టరు టి. రామారావు ప్రాంతీయ శిక్షణ శిబిర సంఘ అధ్యక్షులు మొదటిరోజు సభాధ్యక్షతవహించారు. శ్రీ వి. గోవిందరావు జండా ఎగురవేశారు- శ్రీ వి. సుబ్బారావు శిబిరాన్ని ప్రారంభించారు- శ్రీయుతులు జి. హనుమంతరావు, ఉపాధ్యాయుల సోమేశ్వరం, కె. గోపాలరావు, ఎం-వి. భాస్కర రావు, గురురాజారావు పదకె, ఎస్- శోభనాద్రి, వి- ఎల్- సుందరరావు ప్రభృతులు ఉపన్యసించటం, చర్చలలో పాల్గొనటం జరిగింది-

కాపిటలిస్టులు, మాజీ పాలకుల పార్టీ

స్వతంత్ర పార్టీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా పనిచేయతగినది కాదని శ్రీమతి కృపలానీ

రాయపూర్, అక్టోబర్ 5

ప్రజావసరాల్ని, కాంగ్రెస్‌వాదుల కష్టసుఖాల్ని ప్రభుత్వ విభాగం చేపట్టి ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి అనువుగా కాంగ్రెసులోని సంస్థా విభాగం, పార్లమెంటరీ విభాగాల మధ్య పటిష్ఠ సహకార సహయోగాలను సాధించవలసిన ఎ-ఐ-సి-సి- ఆలోచిస్తున్నదని కాంగ్రెసు ప్రధాన కార్యదర్శిని శ్రీమతి సుచేతా కృపలానీ అన్నారు. ఈ ఉద్దేశంతోనే రాష్ట్రాల స్థాయిలో పనిచేస్తున్న సహయోగ సంఘాలు విజయం పొందలేదని ఆమె తెలిపారు:

మధ్యప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాల్ని పర్యవేక్షించి శ్రీమతి కృపలానీ కాంగ్రెసుకు ప్రజాభిమానం ప్రజాబలం ఎంతో ఉండగా కాంగ్రెసు వాదులేతమలో కాముకీయలాడుకోవడం విచారకరమన్నారు. అయితే కాంగ్రెసులో సమగ్రతకు సమైక్యతకు ఎంత కృషి అయినా జరపుకోమనీ ఎక్కడైనాసరే అవసరమైతే క్రమశిక్షణ చర్యలు గైకొంటామనీ ఆమె తెలిపారు.

ఇటీవల జబల్పూరు, బిలాస్పూరుల్లో కాంగ్రెసు వాదులు కొందరు సంస్థాగత ఎన్నికలకు పెట్టిన తమ డిమాండ్లసుగూర్చి నిరశన దీక్షలు పట్టడం ప్రస్తావించి ఇది మహాత్ముడు చూపిన పథవాన్ని దుర్వినియోగ పరచడమేనని ఇదికేవలం క్రమశిక్షణారాహిత్యంగా పరిగణింపబడి వారిపైచర్యలు తీసుకోవలే విషయం ఆలోచింపబడుతున్నదని శ్రీమతి కృపలానీఅన్నారు.

కాంగ్రెసు ఆర్థిక కార్యక్రమమే శరణ్యం

శ్రీమతి కృపలానీ నిన్న రాయపూర్ మున్సిపల్ కౌన్సిల్ స్వాగత వ్రాతానికి జవాబిస్తూ దేశాన్ని ఆర్థికంగా ఉన్నతికి తేవడానికి కాంగ్రెసు నిర్వహించే సామ్యవాద విధానమే శరణ్యమనీ స్వతంత్రపార్టీవారికా పిటలిస్టు దృక్పథంగాని కమ్యూనిస్టుల జాతి వ్యతిరేక విధానంగాని దేశాన్ని నియంతృత్వానికి లోబడ చేస్తాయనీ అన్నారు.

స్వతంత్రపార్టీ అంతా అసంతృప్తివాదులకూటమి- వారిలో కాపిటలిస్టులు, మాజీ సంస్థానాధిపతులూ ఉన్నారు- వీరికి కాంగ్రెసు అనుసరించే సోషలిస్టు కార్యక్రమం అంచేగిట్టదు- ఇకపోతే కమ్యూనిస్టులు యీదేశానికి ఎంతవరకు విశ్వాసపాత్రంగాఉంటారో అవేద వందేమాతమే. కాబట్టి కాంగ్రెసు కాకపోతే ప్రత్యామ్నాయ పార్టీలుగా వీటిని గహించేవీలులేదు-అని శ్రీమతి కృపలానీ తెలిపారు-

బొంబాయి భవిష్యత్తుపై తేదీ నిర్ణయం లేదు

కాంగ్రెసుఅధ్యక్షురాలి ప్రస్తావన

న్యూఢిల్లీ, అక్టో 5: బొంబాయి రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించడానికి ఒకగడువుగాని లేదా 9మంది సభ్యుల ఉపసంఘం సమావేశానికి తేదీనిర్ణయం గావించమీ లేదని నేడు కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ ఒకవిలేఖరికి జవాబుగా చెప్పారు-

అక్టోబరు 10 నుండి శ్రీమతి ఇందిరాగాంధీ మహారాష్ట్ర ప్రాంతములో ఐదు దినాలు పర్యటిస్తారు- బొంబాయి సమస్యపై యీ సందర్భముగా ఆమె అక్కడి ప్రజాభిప్రాయాన్ని సేకరించగలరు.

టి.సి.ఎం. తో కేంద్ర ప్రభుత్వ ఒడంబడిక

న్యూఢిల్లీ, అక్టో 5

భారతదేశ పారిశ్రామికాభివృద్ధి నిమిత్తం విదేశాలనుండి ప్రయివేటు పెట్టుబడుల్ని సాధించేందుకుగాను ఒక పెట్టుబడుల సాధక కేంద్రం ఏర్పాటునకై అమెరికా సాంకేతిక సహకార మిషన్‌తో భారత ప్రభుత్వము నేడొక ఒడంబడిక కుదుర్చుకుంది. పెట్టుబడుల సాధకసంస్థ స్థాపనకై 57 వేల రూపాయల్ని మిషన్ నుండి భారత ప్రభుత్వానికి లభిస్తాయి.

ఈ ఒడంబడికమీద భారత ప్రభుత్వం తరపున ఆర్థికశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్- పి- సేన్, టి-సి- ఎం- తరపున చాని డైరెక్టరు హోల్బర్టుహాన్డన్ లు సంతకాలుంచారు.

ఈ ఒడంబడిక ప్రకారం భారత ప్రభుత్వంతోను, టి- సి- ఎం- తోను, పెట్టుబడుల సాధక కేంద్రం పాలక వర్గంతోను సమాలోచించేందుకు విదేశీ పెట్టుబడుల సాధక నిపుణుడు ఒకరు వస్తారు- ఆతని జీతభత్యాలన్నీ టి సి-ఎం- ఇచ్చిన 57 వేల గ్రాంటు నుండి భరించబడుతాయి: ఈ నిర్వహణకు, సంస్థ నిర్మాణానికి అవసరమైన అంశాల పై నిపుణుడు సిఫార్సు చేస్తాడు.

ఈపెట్టుబడుల సాధక వ్యవస్థతంగా ప్రయివేటు హోదాలో ప్రభుత్వ ముద్దాయి కొండాడ గజపతిరావు వాయిదు కేసు 3 వ తేదీన విచారణకు స్థానిక జ్యూడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ పి-ఎల్-వెంకటసుబ్బయ్య ఎదుట విచారణకురాగా ప్రాసిక్యూషన్ తర

6 కాలం చూడుడు

గజపతిరావు కేసు విచారణ ప్రారంభం

విజయవాడ, అక్టో 5

తనభార్య కమలమ్మను హత్యచేసినందుకుగాను విచారించబడుచున్న ముద్దాయి కొండాడ గజపతిరావు వాయిదు కేసు 3 వ తేదీన విచారణకు స్థానిక జ్యూడిషియల్ మేజిస్ట్రేటు శ్రీ పి-ఎల్-వెంకటసుబ్బయ్య ఎదుట విచారణకురాగా ప్రాసిక్యూషన్ తర

రాజకీయ ఆర్థిక రంగాల్లో ఇండియాది సొంతవిధానం

పూనా నగరంలో ప్రధాని స్పష్టీకరణ

పూనా, అక్టోబర్ 5

"ప్రపంచంలో ఎక్కడ చూసినా అధికార కేంద్రీకరణకు తాపత్రయం కనిపిస్తున్న యీ రోజులలో భారత ప్రభుత్వం అభివృద్ధి కార్యకలాపాల బాధ్యతలన్నీ గ్రామ పంచాయతులకు ఆర్థిక రంగంలో సహకార సంఘాలకు అప్పగించి వికేంద్రీకరణ ద్వారా భవిష్యత్తుకు గట్టి రాజకీయ ఆర్థికపునాదుల్ని ఏర్పరచడానికి ప్రయత్నిస్తున్నది. ఇది కాపిటలిజాన్ని గాని, కమ్యూనిజాన్ని గాని అనుకరించకుండా మనదేశ కాలపరిస్థితులకు అనుగుణంగా ఏర్పరచుకున్న సొంతవిధానం" అని ప్రధాని నెహ్రూ నేడిక్కడ ఆతుమంది హోజరయినబహిరంగ సభలో ప్రకటించారు.

మునుపటిరోజుల్లో ప్రతికపర్యవేక్షణ కన్నసంపాదకుని వ్యక్తిత్వం ప్రధానంగా ఉండేదికాని యీనాడు సంపాదకుడు ఒకపెట్టుబడిదారు [కిందిఉద్యోగి గా మారినవిని వస్తున్నాడని నెహ్రూ ప్రస్తావించారు. ప్రభుత్వం పత్రికలు వాసేఅభిప్రాయాలతో ఏకీభవించకపోయినా పత్రికలు పద్విమర్శను చేయడం మానవసరంలేదన్నారు.

చైనాతో యుద్ధంరాదు

చైనాతో యుద్ధం సంభవించదనీ అయినా మనం ఎల్లప్పుడూ అప్రమత్తతతో సమైక్యంగా ఉండాలని సరిహద్దు వివాదం మనకు పాఠం నేర్పిందనీ శ్రీ నెహ్రూ పూనా మున్సిపల్ కార్పొరేషన్ పౌరసన్మాన సభలో ప్రసంగిస్తూ అన్నారు-

మనలో మనకు కొద్దిపాటి భేదాభిప్రాయాలున్నా పెద్దసమస్యలు వస్తే ఏకంగా నిలవాలి-లేకుంటే యీఅనైక్యత మరో దేశపుదాడికి స్వాగత మవుతుందనీ నెహ్రూ హెచ్చరించారు- అప్రమత్తత అంటే సైనిక సంబంధిత మాత్రమే కాకుండా సైన్యానికి అందించే సహకారమైక్యత అని ఆయనవివరించారు- సైనికులకు ఉద్యోగాలు తాను సమర్థించలేనని తాను ఆశిస్తున్నామన్నారు.

రక్షణ శాఖ కింది సంస్థలలోరక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ సాధించిన ప్రగతిని ఆయన ప్రశంసించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రధాని పదవి చాలా కీలకమైంది- ఆయనే తన మంత్రుల్ని ఎన్నుకుంటాడు. మీనన్ మీద, జనరల్ తిమ్మయ్యమీద ప్రధానికి విశ్వాసం లేదనుకోరాదు. కాగా వారిని విమర్శించడం పొరబాటు లాభకారి కాదు అని కూడా నెహ్రూ పేర్కొన్నారు-

చిన్నపత్రికల అస్తిత్వ సమస్య

ఈసేళ ప్రధాని నెహ్రూ స్థానిక ప్రముఖ మరాఠీ పత్రిక 'సకాల్'ను సందర్శించినప్పుడుమాట్లాడుతూ వార్తాపత్రికా రంగంలో ఛారిత్ర పత్రికలు గొలుసు పత్రికలు చిన్న పత్రికల్ని స్వాహా చేస్తున్నాయనీ యీ సమస్యకు పరిష్కార మార్గం తోచడంలేదు గాని యీపద్ధతి విరోధింపబడాలనీ అన్నారు-

8 కాలం తరువాయి

పుష్పత్యక్త సాక్షులు ఎవరూ ఈ కేసులో లేకపోవడం ఈకోర్టులో ప్రాథమిక విచారణ జరిగేటప్పుడు ఏసాక్షినీ విచారించవలసిన అవసరంలేదని వాదించారు. ముద్దాయి వకీలు ప్రాసిక్యూషన్ తెలిపిన సాక్షులలో మొదటి ముగ్గుర్ని ఈకోర్టులో విచారించాలని వాదించారు. మేజిస్ట్రేటు ఈ క్రింది తీర్పు ఇచ్చారు: "ఈకేసుహత్యా నేరం ముద్దాయి నేరిలోని రివాల్వరుతుండుగుండు ప్రేల్చబడింది- అయితే రివాల్వరు ఎలా వాడబడిందో ప్రాసిక్యూషన్ సాక్షులు చూడలేదు. రివాల్వరు ప్రేలుడు వారు విన్నారు- కమలమ్మ ఎలా నేలకొరిగిందో చూశారు- రివాల్వరు ప్రేలుడుకు ముందువెనకల సంఘటనలు వారు చెప్పుతున్నారు- అందువల్ల వీరు ప్రత్యక్షసాక్షులు కాదని చెప్పిన అని ప్లెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు వాదనతో నేను ఏకీభవిస్తున్నాను- వీరిని ఈకోర్టులో విచారించవలసిన అవసరం లేదు. ముద్దాయి ప్రత్యక్ష సాక్షులుగా పేర్కొనడానికి గల కారణాలు ముద్దాయి కే తెలియాలి- తనకు న్యాయం జరగడానికి వీరి విచారణ ముఖ్యమని ముద్దాయి ప్లీడరు వాదించారు వీరి విచారణ అవసరం వారుకక్షిపం చడం లేదు- మొదటి సాక్షికు మారిది- ఉమా మహేశ్వరిని చాలా ముఖ్యమైన సాక్షి; ఆమెను ఇక్కడవిచారణజరపాలని నేనుతీర్పు జారీచేస్తున్నాను- ఈవిచారణరాయిదా అక్టోబరు 7వ తేదీన్నాను అన్నారు-

పూనానగరానికి తాను చాలాసార్లు వచ్చానని అయినా యీసారి తనకియబడిన స్వాగతాన్ని తాను మరువజాలనని శ్రీ నెహ్రూ ప్రస్తావించారు. నెహ్రూ రెండుగంటలు ప్రసంగించారు. మన దేశంవంటి బిడుగు దేశంలో దారిద్ర్య నిర్మూలనకు శాస్త్రీయ సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధనమే సరైన అస్త్రమన్నారు-

బొంబాయి రాష్ట్ర భవిష్యత్తు సమస్యను ప్రస్తావించి శ్రీ నెహ్రూ విద్వేషాలు కావివ్వకుండా సుహృద్భావ స్నేహవాతావరణంలో నిరాలస్యంగా పరిష్కారం సాధించాలని తాము ఆశిస్తున్నామన్నారు.

రక్షణ శాఖ కింది సంస్థలలోరక్షణ మంత్రి శ్రీ కృష్ణ మీనన్ సాధించిన ప్రగతిని ఆయన ప్రశంసించారు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రధాని పదవి చాలా కీలకమైంది- ఆయనే తన మంత్రుల్ని ఎన్నుకుంటాడు. మీనన్ మీద, జనరల్ తిమ్మయ్యమీద ప్రధానికి విశ్వాసం లేదనుకోరాదు. కాగా వారిని విమర్శించడం పొరబాటు లాభకారి కాదు అని కూడా నెహ్రూ పేర్కొన్నారు-

దసరాకొరకు

ప్రత్యేక నూతనస్టాకు వచ్చినది.

ESTD:1914 PHONE 4907
FOR LATEST DESIGNS SAREES & GENTS MATERIAL
Visit
N.NARSIMLU
CLOTH MERCHANT
SILK & HANDLOOM CLOTH Merchant
SULTANBAZAR, HYDERABAD-A.P.
నీలకంఠం నర్సిములు
సిల్కు మరియు హ్యాండ్‌లూమ్ వస్త్రాలు
సుల్తాన్‌బజార్, హైదరాబాదు-ఆం.ప్ర.

మలక్‌పేట ప్రభుత్వ వాణిజ్య కళాశాల

విద్యార్థిసంఘ ప్రారంభోత్సవము

హైదరాబాద్, అక్టో 5

ప్రభుత్వ వాణిజ్య కళాశాల మలక్‌పేట విద్యార్థిసంఘ ప్రారంభోత్సవము ఆర్థిక ప్రణాళికా శాఖామాత్యులైన గౌరవనీయ శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన జరిగినది.

"వందేమాతరం" ప్రార్థనతో సభ ప్రారంభమైనది కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ టి-పి-కె చారిగారు మంత్రిగారికి స్వాగత వచనాలు పలుకుతూ గత 14 సంవత్సరాలనుండి ఈ కళాశాల పనిచేయుచున్నదనీ వాణిజ్య విద్యలో విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుచున్నదనీ, ఇటువంటి విద్యాలయమునకు ప్రభుత్వం సరుపోత్సాహమిచ్చి మైకి తీసుకొని రాగలదనే ఆశాభావాన్ని వెల్లడించారు. విద్యార్థిసంఘ అధ్యక్షులు శ్రీ సయ్యద్ అలీముద్దిన్‌గారు శ్రీ మంత్రిగారిని సభకు పరిచయం చేస్తూ ప్రజాస్వామ్యకులుగా, ప్రముఖ రాజకీయవేత్తగా శ్రీ రెడ్డిగారు చేసిన అమూల్యసేవలను మన విద్యార్థిసమాజం గౌరవ ఆదర్శప్రాయంగా పెట్టుకొని నడుచుకోవలసిందిగా విజ్ఞప్తి చేశారు. తత్పశ్చాత్ విద్యార్థిసంఘ కార్యదర్శి శ్రీ ప్రమోద్ అవధానిగారు తమ నివేదికలో వర్తమాన సంవత్సరంలో తాము చేయబోయేపనుల కార్యక్రమాన్ని వివరించుచూ ఈసారి "విజ్ఞాన యాత్ర"ల కొరకు ఎక్కువ ప్రాముఖ్యమిస్తున్నామనీ ఇందు విషయమైఇతర కళాశాల విద్యార్థులకు లభిస్తున్నట్లే విధముల సౌకర్యములను వీరికికూడ కల్పించవలసిందిగా సాంకేతిక విద్యాశాఖను మరియు కళాశాల ప్రిన్సిపాల్‌గారిని కోరారు.

తత్పశ్చాత్ శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు తమ గంభీరోపన్యాసంలో ప్రభుత్వం ప్రణాళికా లక్ష్యాలనువిజయవంతంగా సాధించడానికి తన శక్తినంతా కేంద్రీకరించి కృషిచేస్తున్నదనీ ముఖ్యంగా మన రాష్ట్రంలో తెలంగాణా వెనుకపడ్డ ప్రాంతమనీ అందుకే ప్రభుత్వం "పోచంపాడు"వంటి ప్రాజెక్టుల నిర్మాణం తలపెట్టినదనీ వీటికొరకు కోట్లకొలది రూపాయలు వ్యయపరచబడుచున్నవనీ, వ్యావసాయికంగా మన రాష్ట్రం ముందడుగేసి ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకము కావాలనీ, ఈ సమయంలో ముఖ్యంగా నేటి యువకులు తమ బాధ్యతలను గుర్తెరిగి ప్రభుత్వంతో సహకరిస్తే మనరాష్ట్రం మన దేశం అభివృద్ధి చెందగలదనీ వ్యక్తపరిచారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ అవధాని వందన సమర్పణంతో సభ ముగిసినది

కార్మికపక్షంయీసారి గెలిచి తీరుతుంది

బ్రిటన్ ఎన్నికల ఫలితాలపై గైట్‌స్కెల్ ఊహాగానం

లండన్, అక్టోబర్ 5

13 రోజులపాటు 2000 మైళ్ళ దూరం ప్రయాణంచేసి ఎన్నికలప్రచారం జరిపిన బ్రిటిష్ కార్మిక నాయకుడు గైట్‌స్కెల్ యీసారి పోటీ తీవ్రంగా ఉంటుందనీ, తన పార్టీ గెలుస్తుందనీ అన్నారు.

8 వ తేదీనవే పోలింగ్ జరుగుతుందిగనుక ఓటువేయడానికి ప్రజల్ని సిద్ధపరచడమే యీ మూడు రోజులలో మా జరగవలసినవని అని ఆయన అన్నారు.

4 వ సంయుక్త వారము

అనుపమ చిత్రావారి

సంతాన్

కా॥ రాజేంద్రకుమార్, శామిలికపూర్, నజీర్ హుస్సేన్, చోద్యమైన జేబిలిశ్వాని, డేవిడ్, మాతన నటుడు రీటారాయ్-

జమ్ ఖుద్ మహల్

హైదరాబాద్.

చిత్రి

నిరంతరాబాద్.

ఆటలు: 6 30, 9-30 గం॥

కవితా పిక్చర్స్ రిలీజ్.

[Trupix]

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 5280

1959 అక్టోబర్ 6

మంగళవారము

కాశ్మీర శాసనసభ నిర్ణయాలు

కాశ్మీరరాష్ట్రరాజ్యాంగానికి సవరణలుప్రతిపాదించుచు,అక్కడి శాసనసభ చేసిన నిర్ణయాలు గమనించ దగియున్నవి. ఈ సవరణ ప్రతిపాదనలకు ఆ మోదించుచు శాసనసభలోని అన్నిపక్షాల వారు కలిసి మూడిట రెండు వంతుల సంఖ్యలో తీర్మానించియున్నారు. సమస్త కాశ్మీరు ప్రజలయొక్కయు, రాష్ట్రముయొక్కయు అభ్యుదయమును ఆకాంక్షించు యీ ప్రతిపాదనలు, అత్యధిక సంఖ్యలో ఆమోదించబడుటలో యెటువంటి ఆశ్చర్యము లేదు. నిజానికి యీ ప్రతిపాదనలు కొంతకాలము ముందుగనే జరుగవలసియుండెను. కొంచె మాలస్యముగ నైనప్పటికిని, యీనాడు యీ ప్రతిపాదనలు ఆమోదించబడి, రాష్ట్ర రాజ్యాంగము సవరించబడుట సంతోషకరమైన సంగతి.

వాస్తవికముగా కాశ్మీరు రాష్ట్రము భారత దేశములోని అంతర్భాగము. కాశ్మీరు రాజు, యీ రాష్ట్రమును యూనియన్‌లో ప్రవేశింపజేయుచు, ఒడంబడిక పత్రముమీద సంతకము జేసి హృదయ పూర్వకముగా ఆమోదించియున్నారు. తరువాత కాశ్మీరు ప్రజలచేత యెన్నుకోబడిన రాజ్యాంగ పరిషత్తు ఇందుకు ఆమోదించి కాశ్మీరురాష్ట్రమును భారతయూనియన్‌లో, అంతర్భాగముగా అంగీకరించి యున్నది. కాశ్మీరు మీద సార్వభౌమాధికారము భారత ప్రభుత్వముదే నని నిస్సందేహముగా చెప్ప వచ్చును. ఈ విషయమై ఐక్య రాజ్యసమితి సమావేశాలలోను, భద్రతామండలి సమావేశాలలోను, భారత ప్రతినిధులు బహుపర్యాయములు స్పష్టీకరించియున్నారు.

ఈపరిస్థితులలో కాశ్మీరుకుకొన్ని విషయాలలో ప్రత్యేక ప్రతిపత్తి లభింపజేయుట సమంజసము కాజాలదు. విశేషించి, యీ ప్రత్యేక ప్రతిపత్తి సార్వభౌమాధికారానికి భంగకరముగానుండుట సభావ్యము కాజాలదు. కాని కొన్ని విషయాలలో కాశ్మీరు రాష్ట్రము యీ ప్రత్యేక ప్రతిపత్తిని ఇప్పటివరకు గలిగి యుండుటకు కాశ్మీరు పతాకము, కాశ్మీరు అధ్యక్షుడు (సదర్ రియాసత్) ఇందుకు కొన్ని తార్కాణములు. భారత పతాకమే కాశ్మీరు పతాకము కావలసియుండును. భారత రాష్ట్రపతియే కాశ్మీరు రాష్ట్రపతి కావలసియుండును. కాశ్మీరు రాష్ట్ర పరిపాలకునికి గవర్నర్ ప్రతిపత్తి మాత్రమే యుండవలసియుండును. వాసికన్న ముఖ్యమైనవి కాశ్మీరుకు ప్రత్యేకముగా ఉన్నతోన్నత న్యాయస్థానము ఉండుట మరియు కాశ్మీరుకు ప్రత్యేక ఎన్నికల కమిషన్ ఉండుట. భారత సుప్రీంకోర్టు అధీనములో కాశ్మీరు హైకోర్టు ఉండి, భారతఎన్నికలకమిషన్‌కు అధీనముగా కాశ్మీరు ఎన్నికల నిర్వహణజరుగవలసియుండును. ప్రస్తుతము కాశ్మీరు శాసనసభ గావించిన నిర్ణయాలు ఇందుకు అనుగుణముగా నుండుట మిక్కిలి సమంజసమై యున్నది.

కాశ్మీరు రాష్ట్ర రాజ్యాంగానికి సవరణ గావించుచు, ప్రస్తుతము శాసనసభచేసిన నిర్ణయములలో మొదటిది భారతఎన్నికల కమిషన్ అధికారాలను కాశ్మీరుకు విస్తరింపజేసి వర్తింపజేయుట. త్వరలో యీ విషయమై రాష్ట్రపతి ప్రకటనకూడ జరుగగలదు. రెండవ అంశము కాశ్మీరు హైకోర్టుకు సంబంధించినది. ఈ విషయమై చేసిన నిర్ణయములో కాశ్మీరు హైకోర్టు ఇతరరాష్ట్రాల హైకోర్టు స్థాయిని కలిగియుండవలెననునది, కాశ్మీరు రాజ్యాంగములో సుప్రీంకోర్టు ప్రస్తావన లేనందున యీ స్వరూపములో తీర్మానించుట జరిగినది. రాష్ట్రపతి తమ ఉత్తరువులో ఇందుకు అనుగుణమైన ప్రకటన జేయుచు, ఇతర రాష్ట్రాలస్థాయికి కాశ్మీరు హైకోర్టును తీసికొనివచ్చి సుప్రీంకోర్టుకు అనుబంధము చేయునట్లుగా ఉత్తరువులు యీయగలరు. ఈవిధముగా కాశ్మీరు శాసనసభ సకాలములో సరియైన నిర్ణయాలు గావించినది.

రైలు ప్రయాణ సౌకర్యాలు

టి. బి కాన్సరు రోగులకు తక్కువ ఛార్జీలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

టి-బి- కాన్సరు రోగులు ఆస్పత్రులు, చికిత్సా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలలో చేరడానికి లేక వాటి నుంచి విడుదలయి యిళ్లకు వెళ్ళడానికి చేసే రైలు ప్రయాణాల సందర్భములో ఒంటరిగా వెళ్ళేటప్పుడు మామూలు రైలు ఛార్జీలో వాలుగవ వంతూ. పరిచారకునితో కలిసి వెళ్లేటప్పుడు ఒక ప్రయాణపు ఛార్జీ-యిద్దరికి కలిసి- చెల్లిస్తే ప్రయాణం చేయడానికి ప్రస్తుతం అనుమతించబడుతున్నది.

ఈ నెల మొదటి తేదీ నుంచి ఆ రోగులు తిరిగి వైద్య పరీక్షలు చేయించుకోడానికి లేక అడపాదడపా పరీక్షలు చేయించుకోడానికి రానుపోను ప్రయాణంకు కూడ పై సౌకర్యం కల్పించబడినది

టి-బి- రోగులు తాము నివసించే రాష్ట్రంలో మాత్రమే యీ రకం ప్రయాణాలకు యీ సౌకర్యాలు వినియోగించుకోవచ్చును కాన్సరు రోగులకు అట్టి ఆంక్షలేదు టి- బి- రోగుల విషయంలో రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు వద్దనుంచిగాని చికిత్సా కేంద్రం అధిపతి వద్దనుంచిగాని ధృవపత్రం పుచ్చే తప్ప యీ సౌకర్యం వినియోగించుకోడానికి వీలులేదు. కాన్సరు రోగులు జిల్లా వైద్యాధికారి వద్దనుంచిగాని చికిత్సా కేంద్రం అధిపతి నుంచిగాని ధృవపత్రాలు తీసుకురావాలి పయే చికిత్సా కేంద్రాలకు వెళ్ళి రావడానికి యీ సౌకర్యం యివ్వబడుతుందో ఆ చికిత్సా కేంద్రాల జాబితాను రైల్వేబోర్డు అన్నిరైల్వేలకు పంపారు.

భారతదేశంలో పత్తి ఉత్పత్తి పెంపుదల

కేంద్ర సంఘం సిఫార్సులు

బొంబాయి, అక్టోబర్ 5

బొంబాయిలో జరిగిన భారత కేంద్ర పత్తి వ్యవహారాల సంఘం 80 వ సమావేశంలో దేశంలో పత్తి ఉత్పత్తిని పెంపొందించేందుకు తీసుకోదగు ఆవేశకర్యలను సిఫార్సుచేశారు.

ఆ సమావేశం చేసిన నిర్ణయాలలో కొన్ని యివి:-

దేశంలో వర్షాధారం ప్రాంతాలలో పత్తి ఉత్పత్తి పెంపుదలకు ఏ ఏ కార్యాలు తీసుకోవాలో సలహా యిచ్చేందుకు పత్తిమార్కెటింగ్ నుంచి ఒక స్పెషలిస్టు నిపుణుని రప్పించడం.

సోవియెట్ రష్యాలో అధికంగా పత్తి పండే ప్రాంతమైన టాష్కెంటుకు యిద్దరు భారతీయ శాస్త్రవేత్తలను అక్కడి పద్ధతులను పరిశీలించడానికి పంపడం.

ప్రస్తుత ప్రణాళికా కాలంలో సాధించిన అభివృద్ధి దృష్ట్యా, తృతీయ పంచవర్ష ప్రణాళిక కింద 72 లక్షల బేళ్ళను ఉత్పత్తి చేయాలన్న లక్ష్యం మరింత వాస్తవికంగా ఉంటుందని యీ సంఘం అభిప్రాయపడింది. పత్తివిస్తరణ పథకాలను మరింత పత్వరంగా అమలు జరిపేందుకు రాష్ట్ర వ్యవసాయ శాఖలు మరింత తీవ్రకృషి సాగించాలని సిఫార్సుచేసింది.

కేరళ, మైసూరు రాష్ట్రాలలో 1959-60 వ సంవత్సరంలో 4 వేల ఎకరాలలో లంక పత్తి పండించారనీ, ఆ విస్తీర్ణాన్ని యింకా పెంచడానికి అవకాశాలున్నాయేమో పరిశీలించేందుకు ఆఫీసర్లను నియమించారనీ యీ సంఘానికి తెలుసు. పత్తి విత్తనాలు శుద్ధంగా వున్నాయో లేదో పరీక్షించేందుకు పరీక్షలు జరగాలని కూడా యీ సంఘం సిఫార్సుచేసింది

వమూవా పంట పోటీ పథకం అమలు వ్యవహారాలను పరిశీలిస్తూ, కొద్దిపాటి సవరణలతో ఆ పథకాన్ని మైసూరు, బొంబాయి, ఆంధ్రప్రదేశ్, మద్రాసు రాష్ట్రాలలో అమలులో పెట్టాలని సిఫార్సుచేసింది. ఇతర రాష్ట్రాలుకూడా యిలాంటి పథకాలను అమలు జరపడం అవసరమని యీ సంఘం పేర్కొన్నది.

ప్రభుత్వ సాంకేతిక కళాశాల

ఆంధ్ర సాహిత్య సాంస్కృతిక సంఘము

హైదరాబాద్, అక్టోబర్ 5

కళాశాల తెలుగు విద్యార్థులందరు ఏకమై ఉత్సాహముతో తెలుగు సాహిత్య సాంస్కృతిక సంఘములేని కొరత తీర్చుమని కోరగానే గౌరవనీయ పి ని పాల్ గారైన శ్రీయుత హనుమంతరావు అంగీకరించారు శ్రీ శాయిరెడ్డి శ్రీ వేదమూర్తి ఆదు విద్యార్థుల సంఘాలకత్వములో తరగతి ప్రతినిధుల ఎన్నిక జరిగింది వారి ప్రథమ సమావేశములో సంఘాలకులు తయారు చేసిన "ఆశయాలు- కార్యక్రమము- నియమావళి"ని సమగ్రముగా చర్చించి అంగీకరించిరి దాని ప్రకారము 1-10 1959 నాడు పై సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ వి. శాయిరెడ్డి (ఎల్క్ట్రికల్ 3 వ సం॥) ఏకగ్రీవముగా ఎన్నుకోబడినారు. మరియు నరసింహారెడ్డి [టెలి కమ్యూనికేషన్ 3 వ సం॥] ఉపాధ్యక్షులుగాను. శ్రీ వేదమూర్తి [సివిల్ 3 వ సం॥] కార్యదర్శిగాను, బి బయ్య [సివిల్ 3 వ సం॥] సహాయ కార్యదర్శిగాను. శ్రీ ఎ- నారాయణ [సివిల్ 2వ సం॥] కోశాధిపతిగాను మరియు నలుగురు మొదటి రెండవ సం॥ అనుండి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు, మరియు బి-ఆర్-యన్- దీక్షితులు గారు ఇతనిగా నుండుటకుదయతో అంగీకరించినారు.

ముఖ్యమంత్రితో ఐ.ఎన్.టి.యు.సి నాయకుల భేటి

హైదరాబాద్, అక్టో 5

రాష్ట్ర ఐ-ఎన్-టి-యు సి- అధ్యక్షులు జి-సంజీ రెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి ఎం-ఎ- రషీద్‌లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి కలిసి రాష్ట్రంలోని కార్మికపరిస్థితి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను నివేదించారు.

నిర్ పూర్ కాగజ్‌నగర్‌లోని పేపర్ మిల్లు ఫాక్టరీ లాకౌటు వ్యవహారాన్ని ఈ కార్మిక నాయకులు ముఖ్యమంత్రికి తెలిపి వారి జోక్యాన్ని కోరారు ముఖ్యమంత్రి వీరు తెలిపిన అంశాలను సావధానముగావిని కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడుదామని సమర్థించగలమని అన్నట్టు తెలుస్తున్నది.

పేకమిటీ సిఫారసుల ద్వారా ఉపాధ్యాయులలో ప్రబలిన అసంతృప్తి

రాష్ట్రప్రభుత్వంతొలగించాలని ప్రభుత్వోపాధ్యాయ సంఘరాష్ట్రకార్యనిర్వాహక సమావేశంలోతీర్మానం

మేడ్చల్, అక్టోబర్ 5

నిన్నటిరోజున యిచట సమావేశమైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయసంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశంలో, పేకమిటిసిఫారసులద్వారా తెలంగాణా ఉపాధ్యాయులలోమెజారిటికి యెట్టి ప్రయోజనము లేకపోవుటచే తీవ్ర అసంతృప్తి ప్రబలియున్నదనియు, అట్టి పరిస్థితిని ప్రభుత్వం గుర్తించి అన్ని వర్గాలకు న్యాయం కలుగచేయాలనియు, తెలంగాణా-ఆంధ్ర ప్రాంతాల భావసమైక్యత ఉభయ ప్రాంతాల ఉద్యోగులు పాటించిన మహత్తర విజయమనియు, దీనిని ప్రభుత్వం హర్షించుటకు బదులు విచ్ఛిన్నము చేయుటకు యత్నించడంలోచ నియమనియు, ఆర్థికశాఖామంత్రి హామీపై పరిశీలనలో "క్విట్ వర్క్ డే" ఉద్యమం ఉపసంహరింపబడగా అట్టి సుహృద్భావ వాతావరణ సృష్టికి ఉద్యోగులు తోడ్పడినందుకు అభినందించుటకు బదులు, ఉద్యోగుల నాయకులపై ప్రతికర్యలు పూనడం, ప్లాగ్గా వని స్వల్ప పార్థివరులకు "లాయల్టి ఇంక్రిమెంటు" యివ్వడం ద్వారా ఉద్యోగులలో పరియైన మానసిక వాతావరణము లోపించడంవల్లఇంక్రిమెంటు ప్రభుత్వం వెంటనే ఉపసంహరించాలనియు, శ్రీ రాఘవాచారి, శ్రీ శ్రీరాములు రాష్ట్రఉద్యోగుల క్షేమంకోసం చేసిన కృషిశ్లాఘనీయమనియు కృతజ్ఞతలు తెలుపుతూ ఏకగ్రీవంగా ప్రధాన తీర్మానం ఆమోదింపబడింది.

తొలుత ప్రధాన కార్యదర్శి శ్రీ రామచంద్రారెడ్డి సమర్పించిన నివేదిక, ఆదాయ వ్యయముల జాబితా కరగ్రీవంగా ఆమోదింపబడ్డాయి. 11-9-59వ ముఖ్యమంత్రి శ్రీసీలం సంజీవరెడ్డిని రాష్ట్రఉద్యోగ ప్రతినిధులు కలుసుకొని, తమ సంఘం కనీసపు డిమాండ్లను తెల్పారనియు, ముఖ్యమంత్రి డిమాండ్లపట్ల తగుసానుభూతిని ప్రదర్శించారనియు. యీ పరిణామం దృష్ట్యా రాష్ట్రప్రభుత్వం కోరికలను ఆమోదించి, పేకమిటీద్వారా ఏర్పడిన సందిగ్ధ స్థితిని తొలగించవలసిన అవశ్యకత యెంతైనా ఉన్నదని అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వెలిబుచ్చారు. తదనుసారంగా తీర్మానం సమావేశం ఆమోదించింది- వర్జాస్వామ్య వ్యవస్థలవికేంద్రీకరణదృష్ట్యా యూనియన్ నిర్మాణం. నిబంధనలను సవరించుటకు 5 గురు సభ్యులతో శ్రీ కె-వి- యోగీంద్ర కన్వీనరుగా కమిటీ నియమింపబడింది. పైంబార్డు బిల్లులు, ప్రాంతీయ భాషారీతుల నిబంధనల పరిశీలింపు. ఖిమ్మారు ప్రెయిసింగు స్కూలుమూసివేత, నిజామాబాదు జిల్లా విద్యాశాఖాధికారి వైఖరి మొదలగు అంశాలు 14 సెప్టెంబరున విద్యాశాఖ డైరెక్టరుతో జరిగిన ఇంటర్వ్యూలో చర్చింపబడ్డాయని, డైరెక్టరు తమ సానుభూతిని తెల్పారని కార్యదర్శి వెల్లడిచేశారు-

సవరించిన 20 వ రాష్ట్రమంతటా "టీచర్స్ ఛార్టర్ డే" జరుపుటకు జనవరి 20 నుండి 26 వరకు బేసిక్ విద్యావారం ఉన్నతస్థాయిలో జరుపుటకుతీర్మానాలు అంగీకరింపబడ్డాయి- అఖిలభారత విద్యాసంస్థల ఫెడరేషనుతో యూనియనును అనుబంధము చేయుటకు ఏకగ్రీవంగా సమ్మతి తెలుపబడింది- ఖిమ్మారునుండి ఉపాధ్యాయ శిక్షణా కేంద్రం నిజామాబాదుకు సత్వరం మరలింపబడాలనియు, యిందుకు సంబంధించిన సంపూర్ణ అధికారాలు జిల్లా విద్యాశాఖాధికారికాక ఖిమ్మారు ప్రెయిసింగ్ స్కూల్ ప్రధానోపాధ్యాయుల కివ్వబడాలని సమావేశం తీర్మానించింది. (ప్రెస్)

సూరత్ సమీపంలో గ్యాస్ బావులు

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ వారి కృషి

సూరత్, అక్టో 5

ఇక్కడికి 32 మైళ్ళ దూరములో గల మాహులెజ్ వద్ద త్రివ్వబడిన రెండవ నూనెబావిలో దాదాపు 300 అడుగులలోతున గ్యాస్ అధిక ఒత్తిడితో బయటికి వస్తున్నదని సమాచారం చేరుతున్నది.

గ్యాస్ అధికంగా బయటికి వస్తున్నది ఈప్రాంతంలో పలుబావులలో 4 వేల అడుగుల లోతు త్రవ్వుటకు నూనె మరియు నేచురల్ గ్యాస్ కమిషన్ వారు పూనుకుంటున్నారు.

ఉర్దూ మనకు పరాయి భాష కాదు

ఇతర భారతీయ భాషలవలె అది అని ప్రధాని నెహ్రూ

పూనా, అక్టో 5

ఉర్దూ మనదేశీయ భాషలలో ఒకటని, ఇది పరాయి భాష కాజాలదని ప్రధాని నెహ్రూ అన్నారు.

ఇక్కడ ఆంగ్లో ఉర్దూ హైస్కూలులో మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ప్రధాని నెహ్రూ ఉర్దూకు దేశీయ భాషలలో ప్రధానస్థానం కలదని ఇది భారతదేశానికి ఇతర పరిసరమిత్ర రాజ్యాలతో స్నేహ బంధంగా అలరారుతున్నదని, ముఖ్యంగా ఇది పాకిస్థాన్, అఫ్గానిస్థాన్, ఇతరమధ్యప్రాచ్య దేశాలతో మనకుగల సాంస్కృతిక సంబంధానికి చిహ్నమని వివరించారు.

ముందుకు పదండి!

విద్యార్థులకు నెహ్రూ సలహా

పూనా, అక్టో 5

"ముందుకు పదండి" అని విద్యార్థులకు ప్రధానినెహ్రూసలహాఇచ్చారు

ఇక్కడ ఒక గుజరాత్ విద్యాసంస్థ మాతన భవనానికి ప్రారంభోత్సవము చేస్తూ శ్రీ నెహ్రూ పై విధంగా తెలిపారు.

విద్యార్థులు దేన్నిగూర్చి ఆందోళన చెందవలసిన అవసరంలేదు. జీవితంలో ముందుకు పాగిపోవాలని మాచించారు.

అధినాయక సమావేశం

ఎప్పుడు జరుపాలో ఇంకా నిర్ణయం కాలేదు

పామ్‌స్ప్రింగ్స్, అక్టో 5

అధినాయక సమావేశం ఎప్పుడు జరుపాలనే విషయమై యింకా ఒక అంగీకారం ఏమీ కుదరలేదని ఇక్కడ వెల్లడింపబడినది

వైట్ హౌస్ ప్రెస్ సెక్రటరీ జేమ్స్ హాగర్టీ ఇంకా ఈ అంశంపై యు-టైడ్ స్టేట్సు తన మిత్ర రాజ్యాలతో ఆలోచించాల్సి ఉన్నదని అన్నారు.

అన్నిరకాల పనులూ చేయడానికి సిద్ధంగాఉండాలి

విద్యావంతులకు కేంద్ర మంత్రి ప్రొ॥ హుమయూను కబీర్ విజ్ఞప్తి

త్రివేంద్రం, అక్టో 5

కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమయూన్ కబీర్ అన్నిరకాల పనులూ చేయడానికి సిద్ధంగా ఉండాలని విద్యావంతులైన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

విద్యావంతులు కొన్నిరకాలపనులు మాత్రమే చేయాలనే భావం కూడదని ఆయన హెచ్చరించారు.

కొన్నిరకాల పనులకే సుముఖత్వం చూపేభావం పోవాలన్నారు.

కేరళ విశ్వవిద్యాలయానికి స్నాతకోపన్యాసమిస్తున్న ప్రొ॥ కబీర్ విద్యావంతులలో నిరుద్యోగ సమస్య బయలుదేరి ఒక్క భారతదేశంలోనే విన వస్తుందన్నారు. ఈ విధంగానిరుద్యోగులలో విచక్షణ ఎందుకు చూపాలో వారికు అర్థం కావడంలేదు. అన్ని విధాల నిరుద్యోగమూ అవాంఛనీయమే. ఈ విధమైన పరిస్థితులు కొనసాగరాదు

వ్యవసాయ రంగంలో భారతదేశ అభివృద్ధి విషయం ప్రస్తావించి మన అవసరాలకు, అక్కరకూ అనుగుణంగా అది జరగడం లేదన్నారు. తగినంత మంది సమర్థులూ, విద్యావంతులూ అయిన స్త్రీ పురుషుల్ని ఆకర్షించకపోవడమే యీ రంగంలో అంతగా అభివృద్ధిని సాధించకపోవడానికి కారణమన్నారు.

ఫిజిక్స్, కెమిస్ట్రీ, జీవశాస్త్రం, ఇంజనీరింగ్‌ల సహాయంతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు.

.....

సమ్మెలకు దిగరాదని సింహళ ప్రధానివిజ్ఞప్తి

సింహళ కార్మికులు దేశపురోభివృద్ధికి కృషిచేయాలి

కొలంబో, అక్టో 5

సింహళప్రధాని శ్రీ విజయానంద దహనాయకే ఒక పండేశంలో కార్మిక సంఘాలన్నీ కలసి పని చేసి అందరి పురోభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు-

తమ వాయకుల రాజకీయాలతో ముడిపెట్టుకొనక పని చేయాలని ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు- ఈ విషయంలో దృఢంగా ఉండగోరుతున్నానని ఆయనన్నారు.

కార్మిక సంఘాలకు సమ్మెహక్కు ఉందనీ, అయితే దేశం సమ్మెలతో విసిగిపోయిందనీ, యిక సమ్మెఆయుధం ప్రయోగించరాదనీ ఆయన అన్నారు.

శ్రీపనంపల్లి గోవింద మీనన్

పార్లమెంటుకు పోటీచేయాలని తలంపు

తిరుచూర్, అక్టోబరు 5

తిరుక్కొచ్చిన్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రిగా పనిచేసిన శ్రీపనంపల్లి గోవింద మీనన్ యీసారి కేరళ అవాంతర ఎన్నికల్లో పోటీచేయదలచుకోలేదు.

వరదలవలన నష్టపడింది వ్యవసాయ కూలీలే!

ఆంధ్రప్రదేశ వ్యవసాయకూలీ కాంగ్రెసు సహాయకార్యదర్శి శ్రీ జి. కృపాలినీ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 5

ఉభయ గోదావరి జిల్లాలలో గత వారంగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండావచ్చిన వరదలవలన విరివిగా నష్టపడింది. హరిజనులు వ్యవసాయ కూలీలే. ఒక పక్కన ఎర్రకాలువ, మరొక ప్రక్కన వక్కల కాలువ. వీటికి తోడుకొల్లేటిముంపు. వీటన్నింటికంటె పులిమీద పుట్రవలె గోదావరి ఉద్ధృతం చాలా భీభత్సాలను కలుగజేసినవి అందువలన రైతులు లక్షలాది ఎకరాల పంటను కోల్పోవుటే గాక, వారికి దిన దినం పనిచేసే కూలీలకు తగిన కృతిని యివ్వలేని దుస్థితిలో పడిపోయినారు. అందువలన వ్యవసాయ కూలీలు తగిన పనులు దొరకక కార్యభిక్షలను పెంచుకొనుటకు కటకటలాడి పోవుటేగాక, కూలిపోయిన తమ గుడిసెలను తిరిగి నిలబెట్టుకొనుటకు తగిన ఆర్థిక సహాయం లభించుట లేదు. ప్రభుత్వము చేయుచున్న సహాయం వీరికి అందుటలేదు. వీరి రోదనము అరణ్య రోదనముగానే మిగిలిపోవుచున్నది. తిండి లేక బట్టలేక గృహంలేక, చెట్టుకొక పిట్టగా చెదిరిపోయి నిరాశా పూరితులై పోయారు. రైతులకు అస్తులనుచూచియు, హంగామానుచూచియు ఆర్థిక సహాయాలను అప్పులను యిస్తూవుంది. అయితే యీ నిరుపేదకూలీలకుఅస్తులేవి?హంగామాలేవి? వారిని గురించి చెప్పే వారెవరి? అందువలన వారికి తగినంత ప్రోత్సాహం జరుగుటలేదు. సహకార పరపతి సంఘాలు కూడా అప్పులిచ్చు విధానాలు వీరికి అందుబాటులో లేదు ప్రభుత్వం లక్షలాది యీపేద ప్రజల కాళ్ళయందే కోర్కులగలిగినవాడే శాము చేయుచున్న రిలీఫ్ కార్యక్రమాలు సఫలమగుట ఇని తీరికరోజులగుట వ్యవసాయ పనులమీద ఆధారపడి జీవించు యీ ప్రజలకు రెక్కాడక డొక్కాడుటలేదు. కావున ప్రభుత్వం కరవు పనులను ప్రోత్సహించి యీ పేదలను ఆదుకొనుట సత్వర కర్తవ్యము వ్యవసాయ కూలీ వాయకులు, హరిజన వాయకులు యీవిషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి సహాయపడాలని అర్థించారు- గత వారంగైదు రోజులుగా శ్రీకృపాలినీగారు యీ ప్రాంతాలలో పర్యటించి వరదలవలన విపరీతంగా నష్టపడిన గ్రామాలలోగల హరిజన, వ్యవసాయ కూలీల ప్రజలజీవితాన్ని చూచారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వమునకు మెమోరాండాలు- అర్జీలు పంపించుకొని తమ దుర్భర పరిస్థితులను వివరించుకొనవలసిందిగా వారిని హెచ్చరించారు.

ఇరింజలకుడ అనుచోట ఒక కాలేజి పారస్వత సమితినిప్రారంభిస్తూఆయన ఇంకటితో తాను రాజకీయాలనుండి విరమించబోవనీ అవకాశం ఉంటే తాను పార్లమెంటుకు పోటీచేస్తానని శ్రీమీనన్ చెప్పారు.

ఇండియాపట్ల చైనా వైఖరిలో మార్పుకు కారనం

పెకింగ్ ప్రవర్తన శోచనీయంగా ఉన్నదని శ్రీమతి మీనన్

హుల్లీ, అక్టోబర్

పెకింగ్‌లోని భారత రాయబారి చైనా ప్రధానిని ఎన్నిసార్లు కలువ ప్రయత్నించినప్పటికిని ఆతని దర్శనం లభించడంలేదని విదేశాంగ వ్యవహారాల డిప్యూటి మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్ గత శనివారం ఇక్కడ తెల్పినది.

పెకింగ్‌లోని భారత రాయబారి చైనీస్ విదేశాంగ కార్యాలయానికి ఎప్పుడువెళ్ళి చైనా ప్రధానిని కలువదలచినా ఆతనుదాటాలా పనిలోఉన్నారు ఇప్పుడు కలువరనే సమాధానం దొరుకుతున్నది. మన రాయబారిపట్ల ఈ ప్రవర్తన చాలా శోచనీయము అని శ్రీమతి మీనన్ అన్నారు.

శ్రీమతిమీనన్ ఇలా ఇంకా తెలిపినది:

దలైలామాకు భారతదేశం ఆశ్రయమివ్వడం చైనాకు చాలా కంటకంగా ఉన్నది. చైనా ఇటీవల ఇండియాతో మరో విధంగా ప్రవర్తిస్తుండటానికి కారణం ఇదే. టిబెట్ సమస్యపై చైనా నిజస్వరూపం బయటపడినది. దలైలామా భారతదేశానికి రావడం టిబెట్‌పై చైనా ఆధిపత్యాన్ని ఆ దేశీయులంతా బలపరుస్తున్నారన్న చైనా వాదనలోని డొల్లతనాన్ని వెల్లడిస్తున్నది. సంస్కరణ పేరుతో చైనా టిబెటు ప్రజల జీవిత విధానంలో అన్ని రంగాలలో జోక్యం కలిగించుకొంటున్నది. వారిని వారి జీవిత విధానాన్నే పూర్తిగా మార్చివేసినది. చైనా పరిపాలనపై టిబెటియన్లకు ద్వేషం కలుగడానికి ప్రధాన కారణం ఇదే. టిబెటునుగూర్చి మనకు ఇచ్చిన వాగ్దానాలను చైనా ఒక్కటి పూర్తిచేయలేదు-

పోలండ్ ప్రధాని భారత పర్యటన వాయిదా

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

పోలండ్ ప్రధాని కైరంకేవ

రేడియో కార్యక్రమాలు

హైదరాబాద్-ఎ

బుధవారం, అక్టోబర్ 7

405.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్(ఎ.ర) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని: నవరాత్రి కీర్తనలు 7-00 తె-వా. 7-15 గోసవీడు షేక్ హసన్ సాహెబ్: నాదస్వరం, 7 45 సంగీతశకుణ, [విజయవాడనుండి రిలే] 8-00 అం-వా. 8-15 హిం-వా. 8-30 హిందూస్థానీ సంగీత పాఠం, 8-45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము [విజయవాడ నుండి రిలే], 1-00 మహిళా సమాజము, 1-30 కర్పూరమంజరి నాటిక [విజయవాడ నుండి రిలే], 1-50 తె.వా, 2 00 హైదరాబాద్ బి వలె, 2-10 ఉ-వా. 2-20 హైదరాబాద్ బి వలె 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 రికార్డులతో కూర్చిన కథ [హిందీ], 7-00 తె-వా. 7-15 భజన్ ప్రసారము, 7-30 వార్తా వాహిని, 7-40 విరామ సంగీతం [రి], 7-45 వన్యమృగ సంరక్షణ ప్రసంగము, 7-55 విరామసంగీతం [రి]. 8 00 యామినీ పూర్ణతిలక నాటిక రచన; పి- దక్షిణామూర్తి, 8-30 ఆంగ్లంలో ప్రసంగం. 8-50 సుగమ్ సంగీత్ [ఎ-రి] 9-00 అం వా, 9-15 ఉ వా 9-30 మధుసూదన్ భావే. 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

హైదరాబాదు-బి

42.02 మీ [7140 కిలోసై]

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ [9720 కిలోసై]

మ: 12-30 హైదరాబాద్ ఎ వలె 2-00 గోసవీడు షేక్ హసన్ సాహెబ్ బృందం: వాదస్వరం, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60-14 మీ [4988 కిలోసై]

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30. హైదరాబాదు ఎ వలె 9-00 అం-వా. 9-15 లలిత సంగీత్ [విజయవాడ నుండి రిలే], 9-30 హైదరాబాద్ ఎ వలె. 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు [840 కిలోసై]

ఉ: 6-30 సుభోదయం 6-40 భక్తి రంజని 7-00 తె- వా. 7-15 గోసవీడు షేక్ హసన్ సాహెబ్, బృందం: వాదస్వరం, 7-45 సంగీత శకుణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి

మ: 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 గానసుధ [రి], 1-30 కర్పూరమంజరి నీరియల్ నాటిక [మొదటిభాగము], కీ॥శే॥ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి కథలకు రేడియో అనుకరణ: "అమరేంద్ర", 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి-

3-30 కోరికలు కోరిన పాటలు, 3-45 పాఠశాలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

సా, 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 వార్తావాహిని, 7-40 లలిత సంగీతము, 8-00 యామినీ పూర్ణతిలక నాటిక, 8-30 జాతీయ కార్యక్రమం, 8-50 శాస్త్రీయ సంగీతము [రి], 9-00 అం.వా, 9-15 లలిత సంగీతము, 9-30 వాళంవనజాగుప్త, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

రు. 1500/- ఉచితము

అమృత్‌సర్‌లో తు॥ బంగారము రు. 2-50.

యీ బంగారము సూదంటురాయిపై గీచి చూచిన అసలైన బంగారు గీట్లు చూపించును. దీనితో అన్ని విధములైన నగలు తయారుచేయవచ్చును. ఎంతో అనుభవముగల నగల వ్యాపారులు సయితము, మామూలు బంగారమునకు దీనికి భేదము కనిపెట్టలేరు. యీ బంగారము ప్రత్యాతికి వచ్చుటకు గాను ప్రస్తుతము దీని వెల తులమునకు రు. 2-50 నిర్ణయించబడినది. పోస్టేజి అవసరము, 3 తులములకు రు. 7/-, 6 తులములకు రు 18/-, 15 తులములకు రు 30/- గలదు. యీ బంగారము మంచిదని అనేకమంది ఉత్తరములు వ్రాసినారు. కాదని రుజువు పరచే యెడల రు. 1,500 బహుమతి యివ్వబడును. పూర్తి తృప్తినిచ్చును. లేని యెడల పైకము వాపసు. నేడే వ్రాయండి—

PRADHAN KARYALAYA P. B, 75 (D-11) AMRITSAR

నేటి రాత్రి నేటి రాత్రి

రాజ్యం పిక్చర్స్

కృష్ణలీలలు

తా: రంగారావు, రేలంగి, గుమ్మడి, లక్ష్మీరాజ్యం-

రాజేశ్వర్ - సికింద్రాబాద్

ఆటలు: 6 00. 9-30 గంటలకు.

నవయుగ రిలీజ్.

5 వ వారము

సిప్పీ ఫిల్మ్స్ సమర్పించు

* భాయ్ బహెన్ *

తారలు: దేవికరాణి- బేబీనాజ్- నిషి- రెహమాన్- నిలోఫర్- అన్వర్ హుసేన్ పద్మిని అండ్ జానీవాకర్-

అశోక్ - హైదరాబాద్.

ఆటలు:- 6-30. 9-30 గం॥

(Trupix) విజయ రిలీజ్.

వరంగల్ పట్టణ ఐ. ఎన్. టి. యు. సి. సంఘం

వరంగల్, అక్టో 5

వరంగల్ పట్టణ ఐ-యన్.టి.యు.సి. శాఖకు శ్రీయుతులు వి- గోవింద రావు, మాటేటి రామస్వామిగార్లు కన్వీనర్లుగా ఒక తాత్కాలిక సంఘం లోగడ నాలుగు సంవత్సరముల క్రితం నెలకొల్పబడియుండెను. కాని వారు నాలుగు సంవత్సరములనుండి కార్మిక రంగంలో వరంగల్లులో పమాత్రము అభివృద్ధి లేని కారణంగా కార్మిక ప్రతినిధు-లో అభిప్రాయ భేదాలు వచ్చిన కారణంగా గత ఆదివారంరోజు శ్రీయం- యాదగిరి, మునిసిపల్ కౌన్సిలర్ గారి భవనంలో శ్రీదారా చిత్తారిగారి అధ్యక్షతన సమావేశమైన వరంగల్ పట్టణ ఐ- యన్- టి- యు- సి- కార్మికులు ఈ తాత్కాలిక సంఘమును రద్దుపరచి ఈ క్రింది వారితో నూతన కార్యవర్గమును ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు-

అధ్యక్షుడు; శ్రీవెలగందుల వైకుంఠంగారు, ఉపాధ్యక్షులు; శ్రీ దారా చిత్తారిగారు: ప్రధానకార్యదర్శి: శ్రీ యం యాదగిరిగారు, కార్యదర్శి; బక్కి సత్యదేవ్ గారు; కోశాధ్యక్షులు: శ్రీ పార్శి రామస్వామిగారు మరియు ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా శ్రీయుతులు: టి. వెంకటయ్య, ఆర్. ముత్తిలింగంగార్లు ఇంకా పదిమంది కార్యవర్గసభ్యులుకూడా ఎన్నుకోబడినారు.

నగరంలో ఆహార ధాన్యాల ధరలు తగ్గానని, పంచదార అమ్ముటకు మార్కెటింగ్ సొసైటికి వదిలిపెట్టి ఇవ్వాలని ఆ తీర్మానంలో పేర్కొనబడింది.

లారీబోల్తాపడి ఇద్దరి దుర్మరణం

జంగంపల్లి, అక్టో 3

పాపాదు రాళ్లతో నిండిన లారీ హైదరాబాద్‌నుండి నిర్మలకు పోవుచు మార్గమధ్యమున జంగంపల్లి చెరువులో బోల్తాపడినందున పైన కూర్చున్న ఇద్దరు వెంటనే చనిపోయిరి. లారీ డ్రైవర్ మరియు దాని యజమానికి గాయములు తగిలెను-

కర్పూరమంజరి నీరియల్ నాటిక [మొదటిభాగము], కీ॥శే॥ చిలకమర్తి లక్ష్మీనరసింహం గారి కథలకు రేడియో అనుకరణ: "అమరేంద్ర", 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి-

3-30 కోరికలు కోరిన పాటలు, 3-45 పాఠశాలకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

సా, 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము. 7-30 వార్తావాహిని, 7-40 లలిత సంగీతము, 8-00 యామినీ పూర్ణతిలక నాటిక, 8-30 జాతీయ కార్యక్రమం, 8-50 శాస్త్రీయ సంగీతము [రి], 9-00 అం.వా, 9-15 లలిత సంగీతము, 9-30 వాళంవనజాగుప్త, 10 30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి-

వరంగల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానాల అధ్వాన్న స్థితి

[స్వ: వి]

వరంగల్లు అక్టోబర్ 5

వరంగల్లు పట్టణంలో దరిదాపు ఐదు ప్రభుత్వ దవాఖానాలు అలరారుచున్నవి. రెండు దవాఖానాలు యూనాని వైద్యంవి ఉన్నవి. మహాత్మాగాంధి స్మారక చిహ్నంగా ప్రజలచే విరాళ మివ్వబడి నిర్మించిన గాంధి మెమోరియల్ హాస్పిటాలు కూడా కలదు. మొదట ఈ ఆస్పత్రి తెలంగాణ జిల్లాల ప్రజల సౌకర్యార్థమై ముఖ్యంగా ఖమ్మం, కరీంనగరం, ఆదిలాబాద్, మరియు వరంగల్లు జిల్లావాసులకు అందుబాటులో ఉండుటకు మిలటరీ ప్రభుత్వం హాయాములో విరాళాలు వసూలు చేయబడి మొదట ప్రజలచే ఎన్నుకొనబడిన శ్రీ రామకృష్ణరావుగారి ప్రభుత్వ హాయాంలో పూర్తి చేయబడినది. ఈ హాస్పిటాలులో 200 పడకలను ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించింది కాని రెండు వందల పడకలు లేవు. ఇదికాక వరంగల్లు ప్రాంతీయ మెడికల్ కళాశాల స్థాపనతో ప్రభుత్వం ఈ ఆసుపత్రిని ఇంకా సవిస్తర పరికరములతో ఎక్కువ పడకలతో ఒక పెద్ద ఆస్పత్రిగా రూపొందించుటకు కొంత మొత్తాన్ని కేటాయించినట్లు ప్రకటించింది. కాని కాలేజి స్థాపన జరిగి ఇప్పటివరకు మూడుమాసాల కాలమైనా ఆసుపత్రి వ్యవహారాలలో ఏమాత్రం మార్పులేదు. ఎక్స్‌రే ప్లాంట్లు మొత్తం వరంగల్లు పట్టణ దవాఖానాలలో మూడు ఉన్నట్లు తెలుపబడుతున్నది. ఈ మూడింటికి మూడు పని చేయటంలేదనీ కూడా తెలుపబడింది. ఒక పెద్ద ప్లాంటు యు.జి.యం. దవాఖానాలో, రెండవది టి బి క్లినిక్కు భీమారంరోడ్డులో మరియు మూడవది హన్మకొండ దవాఖానాలో యున్నవనీ ఈ మూడు ఒక మాసం పనిచేస్తే అరుమాసాలు పని చేయకుండా యుంటున్నవనీ తెలుపబడింది.

వరంగల్లు గ్రూపు దవాఖానాలలో ఎవరు ఎప్పుడు వాకబుచేసినా మందులులేవనీ, ప్రభుత్వం సప్లయి చేయలేదనీ తెలుపబడుతూంది బీదవారు దవాఖానాలకు వెళ్ళినా మధ్యతరగతి వారు వెళ్ళినా మార్దా మందులులేవు రాని ఇస్తాం తెచ్చుకోండి అని అంటున్నారట. డాక్టర్లు మరియు వారి బృందం. చివరకు కట్టుకట్టే దూదిగుడ్డలు కూడా సప్లయి చేయబడటం లేదని తెలుపబడుతూన్నది

హన్మకొండ-వరంగల్లు ప్రసూతి శాలల పరిస్థితి మరీ విపరీతంగా యున్నది. గత రెండు సంవత్సరములకంటే నాలుగురెట్లు మంది ప్రసూతికి రావటం జరుగుచున్నది కానిమంచాలు లేవు- ఏదోకొద్దిగా మంచాల సంఖ్య పెంచబడినదే కాని తగినంతగా లేదనే చెప్పబడుతున్నది

డబ్బులు ఆసుపత్రి ఉద్యోగులకు ఇవ్వరాదని బోర్డు మాత్రము వ్రాసియుంటుంది ప్రతిదవాఖానాలో. కాని డబ్బుకొద్దీ-గొప్పో ఇవ్వంది ఆరోగ్యముఖం కూడా చూడరు- స్టాఫ్ కూడ సరిగా-తగినంతగా లేని కారణంగా- బయటి రోగుల సంఖ్యమరియు లోపలి రోగులసంఖ్య ఇదివరకంటే మూడింతలు పెరిగిన కారణంగా ఈవిధమైన అవక తవకలు జరుగుతున్నట్లుభావించబడుతున్నది. అదీకాక ఆయా దవాఖానాల ఉద్యోగులు దాయా మొదలు లేడీ డాక్టర్ వరకూ-వార్డు బాయ్ మొదలు- డాక్టర్ వరకు స్వంత ప్రాక్టీసు తమ తమ గృహాలలో చేసుకొనే అభ్యాసమును అలవరచుకొన్నందువలన కూడా కొంత అన్యాయం ప్రజలకు జరుగుతున్నదని వరంగల్లు ప్రజలు భావించుతున్నారు మరియొక విషయమేమంటే, దంతవైద్యశాఖ, కంటివైద్యశాఖ, చెవ్వు-ముక్కుగొంతు వైద్యశాఖల డాక్టర్లు పట్టణంలో వేరే క్లినిక్కులు పెట్టుకొని ప్రభుత్వ దవాఖానాయైన గాంధీ హాస్పిటాలుకు వచ్చిన రోగులతో ఇక్కడ పరికరాలు మందులు లేవనీ, మా దవాఖానాలకు వస్తే తొందరలో నయంచేస్తామని ఆటూ రోగులను తమ దవాఖానాలకు మళ్ళించుకొనటం- ఒకవేళ ఎవరైనా డబ్బులేనివారు-ఇయ్యలేక బాధలనుభవించేవారు రమ్మని అంటే వారిని సరిగా చూడకపోవటం జరుగుతూందని కొంతమంది రోగులు మా ప్రతినిధికి తెల్పినారు. ప్రతి ప్రత్యేక శాఖ డాక్టర్ గారికి పట్టణంలో స్వంత క్లినిక్కుఉంది.

కాబట్టి ఈపరిస్థితిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్యశాఖవారు తెలంగాణ ప్రజల ఆరోగ్యమును కాపాడుటకై ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగే ఈ విధమైన అన్యాయాలను అరికట్టాలనీ, ఆరోగ్య విషయంమీద ఎప్పటికప్పుడు సరిగా శ్రద్ధతీసికొనవలయుననీ, మందుల సప్లయివగైరా బాగాచేయాలనీ కోరుతున్నారు స్థానిక ప్రజలు.

నిజామాబాద్ చేనేత సహకార సంఘం

దశమ వార్షిక సభ వివరాలు

నిజామాబాద్, అక్టోబర్ 5

నిజామాబాద్ చేనేత సహకార సంఘ 10వ వార్షిక మహాసభ స్థానిక టౌన్‌హాల్‌నందు తేది 29 9 59 రోజున జరిగినది. ఉదయం 9 గంటలకు శ్రీ చిలుకమల్లయ్యగారు రాష్ట్ర మరియు సహకార ధ్వజారోహణము గావించి సహకారజండాను గూర్చి వివరిస్తూ ఏడురంగుల జండా ప్రపంచములోగల అన్ని రాజకీయ సంస్థలకు ప్రియమైనదేనని ఏ సంస్థగూడ ఈ జండాపై వైరముంచదు కావున నేటి ఆర్థిక క్లిష్టపరిస్థితులు జాగుచేయవలెనంటే ఒకేఒక సహకార పద్ధతే అనుకూలించి యున్నది కావున మనమందరముగూడ ఈ జండా క్రిందయుండి మన ఆర్థిక పరిస్థితులు జాగుచేసుకోవచ్చునని సెలవిచ్చిరి.

శ్రీ సి శ్రీశైలం బి కాం-ఎల్. ఎల్ బి. గారి అధ్యక్షతన సాయంత్రం 4 గంటలకు గౌ॥ శ్రీ గుంటక నరసయ్య పంతులు హైదరాబాద్ కేంచేనసం- ఉపాధ్యక్షులు ఈ సభకు ప్రారంభోత్సవము సలుపుచు నాటి హైదరాబాద్ చేనేత పారిశ్రామికుల దుర్భర పరిస్థితులు వివరిస్తూ నేటి ప్రభుత్వ పాలసీ ననుసరించి చూచిన చేనేత పరిశ్రమకు ఎలాటి శాశ్వత రక్షణకల్గుటం లేదాయని విస్తున్నదని సబ్సిడీ విధానమువలన పారిశ్రామికులు మరియు పరిశ్రమ జాగుపడదు మనము జాగుపడవలెనంటే మన మందరము పరిస్థితులను యథార్థంగా తెలుసుకొని ఐక్యతతో మెలగడమేనని ఆశీర్వదించిరి. కార్యదర్శి గద్దాల్ రామ్‌కిషన్ గారు 10వ వార్షిక నివేదిక చదివి వినిపించిరి.

శ్రీ చిలుక మల్లయ్యగారు చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ కావలెనని వాడు శ్రీ రాజగోపాలాచారిగారు చీరెలు, ధోవతులు మిల్లులనుండి ఉత్పత్తి చేయించక చేనేతకే రిజర్వుచేయించిరని అట్టి ప్రతిపాదనకు శ్రీ టి.టి. కృష్ణమాచారి వాటి భారత కుటీర పరిశ్రమలమంత్రిగారు సెస్‌ఫండ్ విధానముతో సబ్సిడీ పద్ధతిని అవలంబించి పెట్టుబడిదారులైన మిల్లు యజమానులకు రక్షణ కలిగించెనని శ్రీ టి.టి. కృష్ణమాచారి తమ మంత్రి పదవినుండి దైదొలగినప్పటికిన్ని చేనేత వారిజాతులు తొలంగకపాయెను కావున ఇవుడు సబ్సిడీ విధానమును రద్దుపరచి నెస్సునిని సంఘ స్థాపు మరియు పెట్టుబడి తడితర ఖర్చులకువినియోగించుకొనిన పారిశ్రామికు లుత్పత్తి చేయుగుడ్డలు గిట్టుబాటు ధరలతో సరసముగ విక్రయం చేయవచ్చునని తెలిపిరి. తదుపరి శ్రీ అల్లి రాజారాంమూర్తి నిజామాబాద్ మార్కెటింగ్ జోనల్ ఆఫీసర్ గారు ప్రసంగించిరి. శ్రీ మానిక్ రావ్ గారు సీనియర్ ఇన్‌స్పెక్టర్ హాండ్‌లూమ్ సహకార డిపార్టుమెంటు వారు నివేదికను పురస్కరించుకొని సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానములు తెలిపిరి. ఈ నివేదిక నూతన సంవత్సర బడ్జెటుతోసహ అంగీకరింపబడెను:

తర్వాత కార్యవర్గ ఎన్నికలు జరిగి దిగువవారు ఎన్నుకోబడిరి;-

యు బి. ఆనంద్ రావ్ అధ్యక్షులు, పెంటం యెల్లప్ప ఉపాధ్యక్షులు, అంకం రామలింగం కోశాధికారి, యస్.ఆర్. మల్లయ్య కార్యదర్శి. సలహా సభ్యులు:- శ్రీ కుండలక్ష్మయ్య, పెంటం దత్తాత్రి, అంకం యెల్లప్ప, ధ్యావనపెల్లి వీరయ్య, అంకం నరసయ్య, ఇరమల్ల గంగారాం [మాకులూర్, కారంపురి నర్సయ్య [గన్నవరం].

సహకార సంఘాలకు ప్రభుత్వ సహాయం

ఆధారపడరాదని కేంద్ర మంత్రి శ్రీ కె. డి- మాలవీయ

బొంబాయి, అక్టోబర్

అఖిలభారత సహకార యూనియన్ అధ్యక్షపదవినుండి తనను విడుదల చేయాల్సిందిగా నిన్న ఉదయం సహకారోద్యమ కార్యకర్తల సభలో కేంద్రగనులు, నూనెశాఖ మంత్రి శ్రీ కె- డి- మాలవీయ అన్నారు.

సహకారోద్యమం విస్తృతమై ఆర్థిక రంగాలలో విన్యసిస్తున్న యీ సమయంలో విశాల ప్రాతిపదికపై ఉద్యమాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందనీ ప్రభుత్వంనుండి ధన సహాయాన్ని ఆశించకుండా సహకార సంఘాలు పనిచేయలేకపోతే అవి సమర్థవంతమయిన అనధికార సంస్థలుగా ఎలా పనిచేస్తాయో అర్థంగావడంలేదనీ శ్రీ మాలవీయ అన్నారు-

తాను అఖిలభారత సహకార యూనియన్ అధ్యక్షుడుగా ఉంటే కొందరు దురభిప్రాయ పడుతున్నారనీ అదీకాక కేంద్ర మంత్రి ఒకరు యూనియన్ అధ్యక్షుడుగా ఉండడం ముచిదికూడ కాదనీ శ్రీ మాలవీయ భావించారు.

తరువాత సహకారోద్యమానికి చెందిన అనేకసమస్యలపై చర్చలు జరిగాయి.

బాలికలు, వయోజన స్త్రీల విద్య

జాతీయ మండలి నియామకం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5

పాఠశాలా విద్యార్థినులు, వయోజన మహిళల విద్యా విషయంలో ప్రభుత్వానికి సలహా యిచ్చేందుకు కేంద్ర విద్యామంత్రిత్వశాఖవారు 25 మంది సభ్యులతో కూడిన జాతీయ మహిళా విద్యామండలిని ఏర్పాటు చేశారు.

శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ యీజాతీయ మండలికి అధ్యక్షురాలు. అధ్యక్షురాలుకాక జాతీయ మండలిలో రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు 14 మంది, కేంద్ర విద్యా సలహామండలి ప్రతినిధి ఒకరు, పార్లమెంటు సభ్యులు యిద్దరు, ప్లానింగు కమిషను, సమాజ వికాస, సహకార మంత్రిత్వశాఖ, ఆరోగ్య కార్మిక మంత్రిత్వశాఖల ప్రతినిధులు చెరి ఒకరు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధి, విద్యా మంత్రిత్వశాఖ ప్రతినిధులు యిద్దరు ఉంటారు

జాతీయ మండలిలో రాజ్యసభ సభ్యురాలు, శ్రీమతి చంద్రావతి లఖన్‌పాల్, లోక్ సభ సభ్యులు శ్రీమతి ఇయా బేస్‌సా కేంద్ర విద్యా సలహా మండలి సభ్యురాలు శ్రీమతి హంసా మెహతా ప్రభృతులు ఉన్నారు-

రాష్ట్రప్రభుత్వాల ప్రతినిధులు

రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు వీరు:- శ్రీమతి సుబ్రహ్మణ్యేశ్వరి, [ఆంధ్రప్రదేశ్], శ్రీమతి పుష్పలతా దాస్, [అస్సాం], శ్రీమతి బ్రహ్మ అహ్మద్ [బీహారు], డా॥ వి- జి- పవార్ [బొంబాయి], బీగ్ బిర్కత్ జలాలుద్దీన్, (జమ్ము - కాశ్మీరు), శ్రీమతి ఓ- సి- శ్రీనివాసన్, [కేరళ], శ్రీ ఎస్-పి-వర్మ, [మధ్యప్రదేశ్], శ్రీ ఎస్. విశ్వనాథన్ (మద్రాసు), శ్రీమతి ఎం. ఆర్. లక్ష్మమ్మ, (మైసూరు), శ్రీమతి ఐ. ఎల్. సింహా, (ఒరిస్సా), పంజాబు పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డిప్యూటీ డైరెక్టర్స్, శ్రీమతి ప్రభామిశ్రా, (రాజస్థాన్), కుమారి కె. డి. ఖన్నా, (ఉత్తర ప్రదేశ్), శ్రీమతి కె. గుప్త, (పశ్చిమ బెంగాలు.)

కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు వీరు:- శ్రీమతి మోనా హుస్సేన్, విద్యా మంత్రిత్వశాఖ శ్రీమతి ఇందుమతి చమన్లాల్, విద్యా మంత్రిత్వశాఖ, శ్రీ ఎం. ఆర్. కోదండరామన్, ప్లానింగ్ కమిషను, డా॥ మిస్. పి దాస్, సమాజ వికాస, సహకార మంత్రిత్వ శాఖ, డా॥ ఎస్. భాటియా ఆరోగ్య మంత్రిత్వ శాఖ. శ్రీ వి. ఆర్. అంతాని, కార్మిక మంత్రిత్వ శాఖ,

దేశీయాంగ మంత్రిత్వ శాఖతో సంప్రదించి, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖవారు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతినిధిని నామినేటు చేస్తారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ సహాయం విద్యా సలహాదారు కుమారి ఎస్- రాజన్, మండలికి కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

మండలి ప్రధాన కార్యాలయం న్యూఢిల్లీలో ఉంటుంది. మండలి ఏటా కనీసం ఒకసారి అయినా సమావేశం అవుతుంది. అవధికార సభ్యుల ఉద్యోగ కాలపరిమితి రెండేళ్లు. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధులు అధికారులుగాని అయి వుండవచ్చును.

బాలికల యొక్క, మహిళల యొక్క విద్యను అభివృద్ధిపరచడానికి మండలి విధానాలు, కార్యక్రమాలు, లక్ష్యాలు, పౌర్వాపర్యక్రమాలు సూచిస్తుంది. బాలికల యొక్క మహిళల యొక్క విద్యకుసుముఖంగా ప్రజాభిప్రాయాన్ని మలచడానికి యీ విషయంలో స్వచ్ఛంద కృషిని వినియోగపరచడానికి మండలి తగు చర్యలు సూచిస్తుంది.

బాలికా, మహిళా విద్యకు సంబంధించిన సమస్యలను గురించి ప్రత్యేక వివరాల సేకరణ, సమూనా సర్వేలు, పరిశోధనా పథకాలు, గోష్ఠుల విషయమై మండలి సిఫార్సులు చేస్తుంది

నాధించిన పురోగతిని మండలి ఎప్పటికప్పుడు మదింపుచేస్తూ ఉంటుంది. జాతీయ మహిళా విద్యా సంఘం సిఫార్సును పురస్కరించుకొని జాతీయ మండలిని నిర్మించాలని నిర్ణయించారు ఈ సంఘం ప్రభుత్వానికి తన నివేదికను 1959 జనవరిలో సమర్పించింది. జాతీయ సంఘాన్ని శ్రీమతి దుర్గాబాయ్ దేశముఖ్ అధ్యక్షతన 1958 మేలో నియమించడం జరిగింది.

నల్గురు విద్యార్థుల రస్టికేషన్

హైదరాబాద్, అక్టోబర్

రామాయంపేటలోని ప్రభుత్వ మిడిల్ కమ్ హైస్కూలులోని కొత్త పదవ తరగతి విద్యార్థులు నల్గురు కొందరు ఉపాధ్యాయులపై చేయిచేసుకొన్నారన్న కారణంగా రెండు సంవత్సరాల వరకు వారిని రస్టికేట్ చేస్తూ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్ డైరెక్టర్ ఉత్తర్వు చేశారు.

తృతీయ ప్రణాళికకు కావలసిన సిబ్బంది

మాండలిక సిబ్బంది సంఘాల పరిశీలన

న్యూఢిల్లీ, అక్టో 5

తృతీయ ప్రణాళికకు ఎంతసిబ్బంది అవసరం అవుతారు అనే విషయమై ఉత్తర దక్షిణ, తూర్పు, పశ్చిమ కేంద్ర మాండలిక సంఘాల తాలూకు సిబ్బంది కమిటీలు సాగిస్తున్న పరిశీలన దాదాపు పూర్తి కావచ్చింది-

ఇంజనీరింగు, వ్యవసాయం, వైద్యం, ఆరోగ్యం, విద్య, పరిశ్రమలు, పరిపాలన మొదలైనవాటికి కావలసిన అంగబలాన్ని వీరు మదింపు చేస్తున్నారు—

ఈ పరిశీలనతో పాటు ఒకమండలంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ కలిసి ఆ ప్రాంతానికి కావలసిన సాంకేతిక సిబ్బందికితర్ఫీదు యివ్వడానికి అక్కడ ఉన్న శిక్షణ సౌకర్యాలను కూడా మదింపుచేస్తున్నాయి- ఏమండలానికి ఆ మండలంలో అవసరమైన శిక్షణ సౌకర్యాలను కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ పరిశీలన జరుపుతున్నారు-

స్వంత సాంకేతిక పాఠశాలలు లేని రాష్ట్రం పొరుగురాష్ట్రానికి తన శిక్షణార్థులను పంపించడానికి అవకాశం ఉన్నదీ లేనిదీ సిబ్బంది సంఘాలు పరిశీలిస్తున్నాయి- అనేక ప్రాంతాలలో ఇదివరకే అంతర్రాష్ట్రీయ సహకారం ఏర్పడిఉంది ఉదాహరణకు జమ్మూ-కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వ్యవసాయ శిక్షణార్థులను పంజాబ్‌లోని వ్యవసాయ పాఠశాలకు పంపడానికి ఏర్పాట్లు చేశాయి— పంజాబు ప్రభుత్వం రాష్ట్రంలోని పర్వత ప్రాంతాల నుంచి గ్రామ సేవకులను ప్రాతిపదిక వ్యవసాయ తరగతిలో శిక్షణపొందడానికిహిమాచల్ ప్రదేశ్‌కుపంపుతోంది-

1956 సెప్టెంబరులో మంత్రివర్గం సేవ నిర్ణయాన్ని అనుసరించి. 1956 నవంబరులో సిబ్బంది డైరెక్టరు కార్యాలయం ఒకటి కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖలో ఏర్పాటు చేశారు-సిబ్బంది విషయాలను పరిశీలించే మంత్రివర్గ సంఘానికి ఇది సెక్రటేరియటుగా ఉపయోగిస్తుంది-సిబ్బందికి సంబంధించిన విభాగాలను కార్యక్రమాలను సమన్వయపరచడం ఈ డైరెక్టరు కార్యాలయం పని- మంత్రివర్గ సంఘం చేసే నిర్ణయాలను అనుసరించి, ఆయా మంత్రిత్వశాఖలు, ఇతర సంస్థలు ఈ కార్యక్రమాలను అమలు జరుపుతాయి-

సిబ్బందికి సంబంధించిన విషయాలనుచూసే ప్లానింగు కమిషను, వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనామండలి విభాగాలతో డైరెక్టరు కార్యాలయం సన్నిహితంగా సహకరించివలిచేస్తుంది అంతేకాక కేంద్రంలోని ఆయా మంత్రిత్వశాఖలతో సిబ్బంది సమస్యలను పరిష్కరించడానికి వారు నియమించే ఆయా ఆఫీసర్లద్వారా అనుబంధం యేర్పాటు చేసుకుంటుంది. ప్రతి రాష్ట్రంలోను యిప్పుడు ఒక సిబ్బంది ఆఫీసరుటూరూడా ఒకరు ఉన్నారు తన రాష్ట్రంలో యిందుకు సంబంధించిన వ్యవహారాలను చూస్తూ ఆ అధికారి, డైరెక్టరు కార్యాలయానికి ఎప్పటికప్పుడు సంగతి సంకల్పాలన్నీ తెలియజేస్తూ ఉంటారు.

కేంద్రంలోని వివిధ సంస్థలు ఇంజినీరింగు, వ్యవసాయం, ఆరోగ్యం మొదలైన వివిధ రంగాలలో సిబ్బంది అవసరాలను, ఇరవులను సమీక్షించాలని మంత్రివర్గం ఆమోదించిన సిబ్బంది కార్యక్రమంలో నిర్దేశించబడింది.

మంగళగిరిలో మంచినీటి కోనేరుల దుస్థితి

మంగళగిరి, అక్టోబర్

గుంటూరు జిల్లాలో మంగళగిరిపట్టణం పెద్ద పుణ్యక్షేత్రం నిత్యం శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని, శ్రీ పానకాలుస్వామి వారిని దర్శించుటకు వేలకు వేలు యాత్రికులు వచ్చుచుందురు. యీ పట్టణంలో రెండుపెద్ద మంచినీటి కోనేరులుగలవు- అవి పూర్వం యాత్రికుల మంచినీటి సౌకర్యార్థం ఏర్పాటు చేయబడినవని చెప్పుదురు ముఖ్యంగా బాలాంబగారినత్రం నానుకొని ఒక పెద్దకోనేరుగలదు. ఈ పట్టణానికి యీ కోనేరు ఒక అందమైన దృశ్యం ప్రకాశిస్తున్న యీ పట్టణంలో యిలాంటి విశాలమైన కోనేరు వుండుట అదృష్టం. దాని విలువను గుర్తించిన వారెవరూ లేకపోయారు ఇటు ప్రజలుగాని అటు ప్రభుత్వంగాని ఒక్కసారి గూడ శ్రద్ధవహించిన పాపానపోలేదు. యిది యిట్లావుండగా ఒకవైపుకోనేరు మురికినీటి కంపువాసన రెండోవైపు అక్కడి ప్రజలు రాత్రింబళ్ళు నిరాటంకంగా చెడగొట్టుట, బట్టలు వుతుకుట, స్నానంచేయుట విచారకరం. దానిలోని మురికినీటిని బయటికి తోడించి దానిచుట్టూ పార్కులాగా ఏర్పాటు చేసి చక్కని బిల్లల నమర్చి నిత్యం కంపుతో బాధపడుచున్న ఆ పరిసర ప్రజానీకానికి తక్షణం విముక్తి కలుగజేస్తారని ఆశింపవచ్చునా? (ఒ-వి)

అఫీషియల్ లిక్విడేటర్ కార్యాలయము

3-4-854, బర్కత్‌పుర, హైదరాబాద్

తేది: 3-10-1959

వినత్‌నగర్, కాంగ్లాస్ వర్క్స్ లిమిటెడ్ కు సంబంధించిన సుమారు 15 టన్నులు పగిలిపోయిన గాజు ముక్కలు 8-10-1959 గురువారము మధ్యాహ్నం 1-0

దసరా విడుదల

9-10-59 సా॥ 2-15 నుండి గొప్ప విడుదల

ఎంతో కాలమునుండి ఎదురు చూచుచున్న యీ చిత్రము ఇప్పుడు వెండితెర నలంకరించుచున్నది.

ముక్కోటి తెలుగు ప్రజల జాతీయ జానపద చిత్రము.

శ్రీ వెంకటరమణ ఫిల్మ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎస్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్ ఆర్.

దర్శకత్వం: సంగీతం: సంభాషణలు:

వేదాంతం రాఘవయ్య. టి. వి. రాజు. సముద్రాల జూనియర్.

రాజేశ్వర్ & దీపక్ మహల్

నిజాం థ్రాబాద్. హైదరాబాద్.

రాజరాజేశ్వరి - వరంగల్.

[Nima] శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి

బహదూర్ జంగ్ బహదూర్ వారి,

టీప్పు సుల్తాన్

తా. జైరాజ్, అనితగుహ, సురేష్, కృష్ణకుమారి, రూప్‌మాల, నూతననటి, జీత్‌బాల.

దర్శకత్వం: సంగీతం:

జగదీశ్ గౌతం. ఎస్ డి. బాటిష్.

ప్యాలెస్

హైదరాబాద్.

నేడు ఆటలు: 3.30, 6 30, 9-30 గం॥

ప్యాలెస్‌లో అక్టోబర్ 5 నుండి 8 వరకు ప్రతిరోజు సా॥ 3-30 గం॥ మ్యాటినీలు.

మనోహర్

సికింద్రాబాద్.

నేడు ఆటలు: 6 30, 9 30 గం॥

మరియు లక్ష్మి - వరంగల్.

త్వరలో: బిబ్లర్టీ - నాందేడ్.

హన్స్ పిక్చర్స్ విడుదల

న్యూయార్క్ ప్రత్తి

న్యూయార్క్, అక్టోబరు 5

ప్రారంభం	32- 04
ముగింపు	32- 06

పబ్లిక్ ప్రయివేటు విభాగాలు

జాతీయరంగంలో రెండూ భాగాలేనని శ్రీబిర్లా

హైదరాబాద్, అక్టోబర్ 5

జాతీయ రంగంలో ప్రయివేటు మరియు పబ్లిక్ విభాగాలు రెండూ భాగాలేనని వీటి మధ్య పోటీ లేదు వాదాన్ని సృష్టించడం నిరర్థకమని ప్రముఖ పారిశ్రామిక వేత్త శ్రీ డి- బిర్లా పేర్కొన్నారు.

రాజస్థాన్ వాణిజ్య పరిశ్రమ మండలి తమకు సమర్పించిన సన్మానపత్రానికి సమాధానమిస్తూ శ్రీ బిర్లా కొన్ని పరిశ్రమల పబ్లిక్ విభాగంలోనే చేపట్టడానికి వీలవుతుందని వానిని ప్రయివేటు విభాగం కావాలని అనరాదని అన్నారు- గత పన్నెండు సంవత్సరాలనుండి దేశాభివృద్ధికి ప్రయివేటు విభాగం కూడా చాలా తోడ్పడినదని ప్రధానపాత్ర వహించినదని ఇది తన పాత్రిమ భవిష్యత్తులోగూడా సమర్థవంతముగా నిర్వహించగలదనిసూచించారు- పారిశ్రామిక వేత్తలు సాంఘిక సంక్షేమాన్ని కాదని ఎప్పుడూ అధిక లాభాల ఆర్జించ ప్రయత్నించరని దేశాభివృద్ధికి వారి లక్ష్యమని వివరించారు-

...—

నగర వార్తలు

మహిళా సేవాసంఘం

మహిళా సేవా సంఘము పక్షాన రెండవ అక్టోబరు మధ్యాహ్నం శ్రీమతి ఇల్లిందల సరస్వతీదేవిగారి అధ్యక్షతన గాంధీ జయంతి జరిగెను. శ్రీమతి సరస్వతీదేవి గాంధీజీ చిత్రపటాన్ని పుష్పమాలతో అలంకరించి ఆ మహాపురుషుడు భారత దేశానికి జాతికిచేసిన సేవను పేర్కొని ఆయన సిద్ధాంతములనుప్రశంసించారు. ఆయన పేరు తలచుకొని భారతీయులు ఇంటింటా దీపము పెట్టుకోవాలని అన్నారు. బాలానంద సభ్యులు గాంధీజీమీద పాటలు పాడారు. శ్రీమతి రమణమ్మ తెలుగుతల్లి మీద గేయాలు పాడారు. కార్యదర్శిని కృతజ్ఞతలతో సభ ముగిసెను.

—

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యవారాయణ మర్చంట్ అండ్‌కమీషన్ ఏజంటీ

ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్

ఫోన్‌నం. 4412.

హైదరాబాద్, అక్టో 5

పల్లా ఒక్కటికి	120 రేట్లు
దొడ్డు బియ్యం	62-0-0 64-0-0
సెంబర్లు కొ॥	65-0-0 67-0-0
సంబర్లు పా॥	74-0-0 76-0-0
కొత్తపాంబార్లు	70-0-74 0-0
మాకలు	40-0-0 50-0-0
వరంగల్ పాంపా॥	74-0-0 77-0-0
కందులు పెద్దకొ॥	58-0-0 64-0-0
కందులు చిన్నకొ॥	52-0-0 54-0-0
మినుములు	50-0-0 58-0-0
పెసలు	44-0-0 45-0-0
శెల్లం	70-0-0 80-0-0
పెసళ్ళు కొ॥	50-0-0 54-0-0
తెల్ల జొన్నలు	52-0-0 58-0-0
పచ్చ జొన్నలు	40-0-0 42-0-0
మిరపకాయలు	240-0-0 300-0-0
పసుపు	
ఉల్లిగడ్డ కొ॥	24.0-0 28-0-0
చింతపండు కొ॥	180-0-0 19 -0-0
నల్ల పులవలు	88-0-0 88-8-0
తెల్ల నువ్వులు	94-0-0 105-0-0
బోధన్ చక్కెర[సంచికి]	
పెద్ద కందిపప్పు	85-0-0 90-0-0
చిన్న కందిపప్పు	75-0-0 80-0-0
పెసరపప్పు	66-0-0 67-0-0
పెసరపప్పు	72-0-0 74-0-0
మినుపపప్పు	72 0-0 78-8-0
ఆముదాలు	
లంకపిండి	19.0-0 60-0-0
ఇలాతి కాయ చి॥	
యెర్ర నువ్వులు	90-0-0 91-0-0
యెర్రబొబ్బర్లు	

12 రేట్ల మణుగు

అల్లం	10-0-0 11-0-0
యెల్లిగడ్డ	10-0-0 11 8-0
పల్కునూనె	18-12-0 18-18-0

ఆలుగడ్డలు

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులుపంపవచ్చును. తెప్పించుకోవచ్చు.

వెండి బంగారం ధరలు

సముద్రాల రాఘవులు గారి చంద్రయ్య దుకాణం

విద్దంబర్ బజార్, ఫోన్ నెం 4890

హైదరాబాదు, అక్టోబర్ 5

బంగారం	122-12-0
ఆర్నోక్ చిప్పలు	128-4-0
సవరను	83-0-0
వెండి 100 తు	204-0-0
డాలర్ తు 1॥	2-1-0

గంగాధర పంచాయితీ సమితి

తుది సర్వసభ్య సమావేశం

కరీంనగర్, అక్టోబర్ 5

గంగాధర పంచాయతీ సమితి తుది సర్వసభ్య సమావేశానికి మొట్టమొదటిసారిగా జిల్లా అధికారులంతా హాజరై సభ్యుల సందేహాలకు ఉచిత రీతి సమాధానమిచ్చారు. సమావేశము ఈసారి చొప్పదండి గ్రామములో జరిగింది- సమితి ఆయవ్యయాలకు సంబంధించిన అన్ని అంశాలపై జరిగిన చర్చలకూ, ప్రశ్నపరంపరలకు శ్రీనరసింహారావు సమాధానమిచ్చారు. వచ్చే నవంబర్ మాసంలో కొత్త అధ్యక్షుణ్ణి ఎన్నుకొనుటకు ఇప్పటినుండే సన్నాహాలు జరుగుతున్నవి.

శ్రీ సి. సూర్యారావు (కలెక్టర్, కరీంనగరం) సర్వసభ్య సమావేశానికి హాజరైనారు శ్రీ సూర్యారావు పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులు, గ్రామ పంచాయితుల నిర్మాణం, అధికార వికేంద్రీకరణ ప్రాధాన్యమును విశదీకరిస్తూ పంచాయతీలు, స్వతంత్రంగా నడవాలన్న గ్రామీణులు విద్యావిధ్యనించి. సహకార భావాన్ని పెంపొందించుకొని అందరికీ తాను; తనకు అందరూ అండగా ఉండాలనే భావంతో వ్యవహరించినచో అధికార వికేంద్రీకరణ ఉద్దేశం ఫలప్రదంఅవుతుంది లేకున్నలేని చిలికలు, చిక్కులు, స్పర్థలు పొడచూపి గ్రామ రాజ్యం భగ్నమవుతుందని సభికులకు హెచ్చరించారు.

అనంతరం శ్రీయుతులురాంచంద్రారెడ్డి (జిల్లావ్యవసాయశాఖాధికారి)బ్లాకు సహకార సంఘాల వికాసాధికారి తమ శాఖా విషయాలపై ఉపన్యసించారు.

—

అబ్కారీ బకాయాల వసూళ్ళు

ప్రభుత్వ విధానంపై సంఘ కార్యదర్శి విమర్శ

హైద్రాబాద్, అక్టో 5

తెలంగాణా అబ్కారీ బకాయాదార్ల సంఘ ప్రధాన కార్యదర్శి ఈ విధంగా ప్రకటిస్తున్నారు:

"ప్రభుత్వ బకాయాల వసూళ్ళ కోసం అవలంబించదగిన పాలసీని ముఖ్యమంత్రి వివరించారు ఆంధ్ర ప్రదేశ్‌లో మొత్తం బకాయాలు 18 నర కోట్లనీ అందులో 2 కోట్లు మాత్రం డిసెంబర్ మాసాంతం వరకు కచ్చితంగా వసూలు చేస్తామని ఇందుకోసం ప్రత్యేకాధికారులను నియమిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. పై 18 నర కోట్లలో 14 కోట్ల 60 లక్షలు ఇతర రకాలైన బకాయాలనీ, 3 కోట్ల 90 లక్షలు అబ్కారీ బకాయాలనీకూడా అయన అన్నారు. కాని 3 కోట్ల 90 లక్షలలో ఒకకోటి మిగతా 14 కోట్ల 60 లక్షలలో ఒక కోటి వసూలు చేస్తారట! తెలంగాణపట్ల పక్షపాతవైఖరికి ఇది ప్రబల నిదర్శనం అనవలసి ఉంటుంది.

చిరకాలంగా అబ్కారీ బకాయాదార్లు తమ బకాయా లెక్కలలోని అవకతవకలను పరిష్కరించాలనీ న్యాయంగా బాకీలేలిన మొత్తాలు చెల్లించుకోడానికి వాయిదా పద్ధతులను ప్రభుత్వం అంగీకరించాలనీ అందోళన చేస్తున్నారు. ఎన్నో మెమొరాండములు, ఎన్నో రాయబాతవర్గాలుకూడా ప్రభుత్వనిరంకుశవిధానాన్నిమార్చలేకపోయినందుకు చాలా విచారిస్తున్నాను-

ఇప్పటికైనా ప్రభుత్వం సానుభూతితో ఆలోచించి మొత్తం అబ్కారీ బకాయాలను వాయిదాల పద్ధతిపై చెల్లించుకొనే ఏర్పాటుకు అంగీకరించి మొదటి వాయిదాగా 10 శాతంమాత్రమే వసూలు చేసుకొంటే ఇటుబకాయాదార్లకు, అటు ప్రభుత్వానికి ఇబ్బంది లేకుండా పోతుంది."

—

నెమ్మాని గ్రామంలో పోస్టాఫీసు

నల్లగొండ, అక్టో 5

తా॥ 28-9-59న నల్లగొండ తాలూకాకు చెందిన నెమ్మాని గ్రామములో నూతనముగా బ్రాంచి పోస్టాఫీసు స్థాపించబడినది- దీని ప్రారంభోత్సవము నల్లగొండ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గారయిన శ్రీ బి- యన్- మూర్తిగారిచే జరుపబడినది. ఈ నూతనబ్రాంచి ఆఫీసు "వార్కెట్ పల్లి" సబ్ పోస్టాఫీసుకింద పనిచేయుచుండగలదు.

—

హనన్‌పర్తి మండల కాంగ్రెస్

వరంగల్, అక్టో 5

హనన్‌పర్తి మండల కాంగ్రెసు ఎన్నికలుజరిగి ఈ క్రింది కార్యవర్గము ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది.

అధ్యక్షులు: శ్రీ గోపరాజు మంకయ్య శ్రీ జి. మాధవరెడ్డి, కార్యదర్శి, కోశాధ్యక్షులు: శ్రీ కె-శ్రీధరం గుప్తగారలు మరియు 10 మంది కార్యవర్గసభ్యులుగాకూడా ఎన్నుకోబడినారు వీరిలోఒకస్త్రీకూడాకలదు.

రాష్ట్ర వార్తలు

నర్సరావుపేట

నర్సరావుపేటలోని వెంకట రమణ మున్సిపల్ కాలనీలో అక్టోబర్ 2వ తేదీన ఆయుర్వేద గురుకులానికి ఆయుర్వేద బోర్డు అధ్యక్షుడు డా॥ ఆచంట లక్ష్మీపతి ప్రారంభోత్సవం చేశారు-

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుపై యీ గురుకులాలు నెలకొల్పబడుతున్నవి- గురుకులాలు సి.బిస్, ఆశ్రయ ఆదర్శాల్నిగూర్చి డా॥ లక్ష్మీపతి ప్రసంగించారు- గాంధీజీ అనుచరులుగా మనం కొత్తపథాన్ని రూపొందించాలి ఆయుర్వేద ఆరోగ్య పర్యీసులకు ప్రతిరాష్ట్రంలో ఒక కొత్తశాఖ ఉండాలన్నారు.

సంగారెడ్డి

కలక్టర్ శ్రీ టి- ఎన్- కపూర్ మహిళా మండలిని సందర్శించారు, గాంధీజయంతి రోజున జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

రామాయణపేట బ్లాకు యాజమాన్యం లో గ్రామ పంచాయితీ అధ్యక్షుల శిక్షణ శిబిరం అక్టోబర్ 2 నుండి 4 వరకూ జరిగింది. బ్లాకు అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్-హనుమంతరావు పర్యవేక్షించారు- కలక్టర్ శ్రీ టి-ఎన్-కపూర్ శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు- సుమారు 40 మంది సర్పంచ్‌లు యీ శిబిరానికి హాజరైనారు-

రామాయణ పేట బ్లాకులోని నిజాంపేటలో కలక్టర్ శ్రీ టి-ఎన్-కపూర్ కమ్యూనిటీ రేడియో కు ప్రారంభోత్సవం చేశారు- రేడియో ప్రయోజనాన్ని పొంది, విజ్ఞానార్జన చేయవలసిందిగా కలక్టర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కాకుళం

గాంధీ జయంతి రోజున జాతీయ దినోత్సవం కూడ శ్రీకాకుళంలో జరిగింది- శ్రీ రొక్కం లక్ష్మీనరసింహం దొర, [ఎం- ఎల్- ఏ-] పతాకాన్ని ఎగురవేశారు- పాఠశాల విద్యార్థులు, ఉద్యోగులు, అనధికారులతో ఊరేగింపు జరిగింది.

పాలకవాడలోని గొంతివీధిలో శ్రమదాన ఉద్యమం నిర్వహించబడింది- కలక్టర్ శ్రీ హసీం అలీ ఖాన్, శ్రీ ఎం-వి-ఎస్- సు బ్రహ్మణ్యం తదితర జిల్లా అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వహరిజన హాస్టల్స్‌లోని విద్యార్థులకు జిల్లా కలక్టర్ వస్త్రాలను పంచి పెట్టారు-

జిల్లా ఆరోగ్య శాఖాధికారి, జిల్లా విద్యాశాఖాధికారి, మునిసిపల్ కమీషనర్‌లతోకూడిన ఒక కమిటీ గొంతి వీధిలో యింటింటికి వెళ్ళి ఉత్తమ గృహాల్ని, శిశువుల్ని ఎన్నుకొని బహుమతులిచ్చింది-

సాయింత్రం శ్రీ రొక్కంధొర అధ్యక్షతలో బహిరంగసభ జరిగింది. శ్రీ త్రివురాన రాఘవదాస్, ఎం-ఎల్ సి- "కేసరి" పత్రికా సంపాదకుడు శ్రీ జె- వి- సుబ్బారావు, బాపయ్య వి. నరసింహం ప్రసంగించారు.

డోర్నకల్

తక్కువజీతాలు పన్నేవారికి గృహవసతి పథకంక్రింద డోర్నకల్ పట్టణ కమిటీకి కేటాయింపు సలహాసంఘం ఏర్పడింది- డిప్యూటీ కలక్టర్ లేక తహసీల్దార్ అధ్యక్షులుగా ఉంటారు పట్టణ కమిటీ అధ్యక్షుడు, శ్రీ జి. సత్యనారాయణ, నందులాల్ ఆ కమిటీలో సభ్యులు.

—

ఉపాధ్యాయుల సమావేశం

మేడ్చల్, అక్టో 5

ప్రభుత్వ ఉపాధ్యాయసంఘ కార్యవర్గ సమావేశానంతరం ప్రభుత్వబేసిక్ స్కూలింగు పాఠశాలలో హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ వి- రామకృష్ణారావు అధ్యక్షతన సన్మానసభజరిగింది. మేడ్చల్ తాలూకా శాఖ కార్యదర్శి శ్రీ బి.చంద్రారెడ్డి, పాఠశాల ముఖ్యమంత్రి శ్రీ భీమన్న అతిథులకు స్వాగతము తెలిపారు. జిల్లాశాఖ ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీ కె. వి. వంజీవరావు అతిథులను పరిచయం చేశారు. సంఘ ఉపాధ్యక్షులు శ్రీ ముత్తారెడ్డి, అధ్యక్షులు శ్రీ వి. రాఘవాచారి, పదోన్నత కార్యదర్శి శ్రీ కె రామచంద్రారెడ్డి తమ ప్రసంగాలలో పాఠశాల సామాజిక కేంద్రంగా మారాలనియు, ఉపాధ్యాయుడు గ్రామజీవనానికి సంపూర్ణ విశ్వాసం కలుగజేయడానికికృషి చేయాలని ఉద్బోధించారు- పాఠశాలవిద్యార్థుల శ్రమశిక్షణ, అతిథ్యాలను ప్రశంసిస్తూ కేంద్రం ప్రాథమిక విద్యాభివృద్ధికై ఆదర్శంగా మారగలదని ఆశించారు. అఖరున తాలూకా శాఖ కార్యదర్శి శ్రీ జనార్దనరావు కృతజ్ఞతాభి వందనాలు తెలిపారు.

తృతీయ ప్రణాళికలో రాష్ట్రవిద్యాశాఖకు

30కోట్లు కేటాయించ బడునని విద్యాశాఖ డైరెక్టర్ శ్రీరామలాల్ ప్రకటన

నిజాంబాద్, అక్టోబర్ 5

విద్యాశాఖ డైరెక్టర్ డా॥ ఎన్. రామలాల్ సెప్టెంబర్ 30వ తేదీన సాధనా మందిర్ ఆవరణలో పిల్లల కార్యాలీలో ప్రసంగిస్తూ తృతీయ పంచవర్ష ప్రణాళికలో ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యావ్యాప్తికు- 30 కోట్లు కేటాయించ బడినవన్నారు-

8వ తరగతి వరకూ పిల్లలకు నిర్బంధోచిత విద్యను ప్రవేశ పెట్టాలనే సూత్రాన్ని ప్రభుత్వం ఆమోదించినదన్నారు.

ప్రజల్ని విద్యావంతుల్ని చేయడమే ప్రస్తుతం ప్రభుత్వ ఆశయమని ఆయన అన్నారు- బొల్లారం. అల్వాల్‌లోని ఉన్నత, మాధ్యమిక, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులంతా యీకార్యాలీలో పాల్గొన్నారు.

విశేష ప్రదర్శనం కూడ జరిగింది.

పండుగలకు మరియు ప్రతిరోజు ధరించుటకు

RAM DRESSES

రామ్ డ్రెస్సెస్

మీ అభిరుచికి తగినవి.

దసరాకు ప్రత్యేకస్టాకు

బుష్‌షర్ట్స్, షర్ట్స్, ప్యాంట్స్, పిల్లల దుస్తులు, ఫ్రాక్స్ మొ॥

మా షోరూమ్

సుల్తాన్‌బజార్ క్రాస్

హైదరాబాద్ నందు చూడండి.

(A: A.)



జాతీయ పొదుపు పథకాలద్వారా ఆతని భవిష్యత్తుకోసం నిలవచేయండి. నియమంగా పొదుపుచేసి, ఆ డబ్బును భారత ప్రభుత్వంవారి చిన్నమొత్తాల సెక్యూరిటీలలో పదుపు పెట్టడం శ్రేయస్కరం. అందువలన మీరూ, మీ పిల్లలూ సుఖంగా, సంతోషంగా ఉండగలిగే దేశం రూపొందుతుంది.

- 12 - ఏళ్ల జాతీయ ప్రణాళిక పొదుపు సర్టిఫికెట్లు
- 10 - ఏళ్ల క్రెడిట్ సేవింగ్స్ డిపాజిట్ సర్టిఫికెట్లు
- 15 - ఏళ్ల అన్యుయిటీ సర్టిఫికెట్లు
- పోస్టు ఆఫీసు సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్లు
- గయపు డిపాజిట్ పొదుపు పథకం

జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ

నాగపూర్‌లో ఉన్న నేషనల్ సేవింగ్స్ కమిషనర్‌గాను, ఏ రాష్ట్రంలోని ప్రాంతీయ నేషనల్ సేవింగ్స్ ఆఫీసుగాను మీకు ఏ వివరాలు కావాలన్నా సంతోషంతో తెలియజేస్తారు.

ప్రణాళికకు సహకారమివ్వండి మీ పేరుతో మీరు కృషి చేయండి

DA 50/170

Edited Printed and published by N Narotham Reddy M. A. for the Golkonda Publications Ltd at the Golkonda Patrika Printing Press Hyderabad (A.P)

దిసిర్ సిల్క్ లిమిటెడ్

నోటీసు

పైన ఉదహరించబడిన కంపెనీ అసాధారణ సర్వసభ్య సమావేశము 1959 అక్టోబర్ 29 వ తేదీ గురువారంనాడు సాయంత్రం 4 గంటలకు కంపెనీ రిజిస్టర్డు కార్యాలయం "అలీవిల్లా", 6-3 855, సోమాజిగూడా, హైదరాబాద్‌లో యీ దిగువ తీర్మానాన్ని పరిశీలించి అర్హమైతే యథాతథంగానూ, మార్పులతోగాని సాధారణతీర్మానంగా ఆమోదించడానికై జరుగగలదని ఇందుమూలముగా తెలుపబడుచున్నది:

"కేంద్ర ప్రభుత్వ ఆమోదమునకు లోబడి ఇట్లు తీర్మానించబడింది.

1960 ఆగస్టు 15 నుండి పది సంవత్సరాలపాటు కంపెనీ మేనేజింగ్ ఏజంట్లుగా మెసర్స్ బిల్లాబ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్ వారు తిరిగి నియమింపబడినారు. గుర్తింపునిమిత్తం రైర్మన్ సంతకముతో సమావేశం ముందుంచబడిన ముసాయిదా ఒప్పందంలో పేర్కొనబడిన షరతులకు లోబడి అందు పేర్కొనబడిన ప్రతిఫలం వారికి లభించగలదు. ఉదాహరింపబడిన ముసాయిదా ఒప్పందంలోని షరతులకు ఏవైనా సవరణలుంటే డైరెక్టర్లు, మెసర్స్ బిల్లాబ్రదర్స్ ప్రయివేటు లిమిటెడ్ వారు కేంద్ర ప్రభుత్వం తన ఆమోదం లభింపజేయడానికిగాను సూచించే షరతులుగాని, సవరణలుగాని అమలుపరిచేనిమిత్తం పరస్పరం చర్చించి అంగీకరించుకున్న మీదట మెసర్స్ బిల్లాబ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్‌వారితో ఒప్పందం కుదుర్చుకోడానికి కంపెనీ డైరెక్టర్లకు అధికారం ఇందుమూలంగా ఇవ్వడమౌతున్నది."

"అలీవిల్లా"
6-3-855, సోమాజిగూడా,
హైదరాబాద్ (ద)
1959 అక్టోబర్ 1.

బోర్డువారి అనుమతితో
ది సిర్ సిల్క్ లిమిటెడ్ తరపున,
బి. ఎల్. సర్వేనా,
కార్యదర్శి
(కంపెనీలా)

షరా:- సమావేశానికి హాజరై ఓటుచేయగల అర్హతగల ప్రతి సభ్యుడు ప్రాక్సీని పంపి తనకు బదులుగా ఓటు చేయించవచ్చు. ప్రాక్సీ విధిగా కంపెనీ సభ్యుడై ఉండనవసరంలేదు.

19.8 కంపెనీల చట్టం 178 సెక్షన్ ప్రకారం ఆవసరమైన వివరణాత్మకమైన స్టేట్ మెంటు కంపెనీ వాటాదారులకు పోస్టు ద్వారా పంపబడినది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆంధ్ర ప్రాంతంలో ని కంపౌండర్లను, ఫార్మసిస్టులను, ఫార్మసిస్టుల ఫస్టు రిజిస్టరులో రిజిస్ట్రేషన్ చేయుట

ప్రకటన

1948 సంవత్సరపు ఫార్మసీచట్టం యొక్క 82 సెక్షన్ కాలూకు 1వ ఉపసెక్షను ననుసరించి దరిమిలా రిజిస్ట్రేషన్ నిమిత్తమై యీ రాష్ట్రపు సెకండరీస్కూలు లీవింగ్ సర్టిఫికెట్టు పరీక్షను మెట్రిక్యులేషన్ పరీక్షతో సమానంగా పరిగణించవలెనని ప్రభుత్వం ప్రకటించింది. ఈ సందర్భంలో ఒక అభ్యర్థి సెకండరీస్కూలు లీవింగ్ సర్టిఫికెట్టు పరీక్షలో ఉత్తీర్ణుడైనాడని ప్రకటించుటకుగాను అతడు సబ్జెక్టులను ఒక పర్యాయం తీసుకున్నాలేక తీసుకోకపోయినాసరే యీ దిగువ శాతం మార్కులను పొందవలెనని కూడా ప్రభుత్వం ప్రకటించింది.

ఇంగ్లీషు	.... 35 శాతం
మాతృభాష లేక ప్రాంతీయభాష	... 35 శాతం
మిగిలిన మూడు సబ్జెక్టులు	... ఏవేని 2వ సబ్జెక్టులలో 35 శాతం; మూడవ సబ్జెక్టులో 25 శాతం.

కాబట్టి ఫార్మసిస్టుల ఫస్టు రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులైయుండి ఫస్టు రిజిస్టరులో రిజిస్టరు చేయించుకోనట్టి కంపౌండర్లు ఫార్మసిస్టులు పై ప్రకటనను గమనించవలెను అట్టివారు వాన్ మెట్రిక్యులేట్లయివుండి పైన పేర్కొనబడ్డ శాతం మార్కులను పొందనట్లయితే వారు 'సామాన్య పరీక్ష' నిమిత్తం గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటుకు దరఖాస్తు పెట్టుకోవలెను. అలా "సామాన్య పరీక్ష" లో ఉత్తీర్ణులైనట్లయితే వారు దరిమిలా రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులుకాగలరు "సామాన్య పరీక్ష" ను గుంటూరు గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంటు నిర్వహింపగలరు. ఫార్మసిస్టుల ఫస్టు రిజిస్టరులో రిజిస్ట్రేషనుకు అర్హులైవుండికూడా 1-12 1947 తేదీలోపుగా రిజిస్టరు చేయించుకోనట్టి కంపౌండర్లు, ఫార్మసిస్టులు రిజిస్ట్రేషన్ నిమిత్తమై హైద్రాబాదులోని ఆంధ్ర ఫార్మసీ కౌన్సిలు రిజిస్ట్రారుకు దరఖాస్తుపెట్టుకోవలెను.

ఈ పరీక్షకు పెట్టుకోబడే దరఖాస్తులు గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి) సూపరింటెండెంటుకు 10 10-1959 తేదీ సాయంత్రం 5 గం॥ ల లోపుగా చేరవలెను. అభ్యర్థులు పూర్తి పేరు, చిరునామా తెలుపుతూ కంపౌండర్లకు డిస్పెన్సర్లకు యోగ్యమని రాష్ట్రప్రభుత్వం పరిగణించినట్టి పరీక్షకు సంబంధించిన డిప్లొమాలు లేక సర్టిఫికెట్ల సర్టిఫైడ్ కాపీలనుకూడా జతపరచి పంపవలెను.

పై పరీక్ష ఇవ్వదలచినఅభ్యర్థులు గుంటూరు గవర్నమెంటు జనరల్ ఆసుపత్రిలో 12-10-1959 తేదీ ఉదయం 9 గంటలకు రెసిడెంట్ మెడికల్ ఆఫీసరు వారి ముందు హాజరుకావలెను.

(సం) సూపరింటెండెంటు,
గవర్నమెంటు జనరల్ ఆసుపత్రి, గుంటూరు.